E KABURU - Digital News Paper
E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
హైదరాబాద్ (తేదీ) 26-03-2026 (వారం) గురువారం సంపుటి: 02 || సంచిక:83 || పేజీలు–6
www.ekaburu.com



# డిమాండ్ల యుద్ధం

- శాంతి చర్చలపై అమెరికా, ఇరాన్ చెరోదారి
- యుద్ధం నిలిపివేతకు 15 పాయింట్ల ప్రణాళికను రూపొందించిన అమెరికా
- పాక్ మధ్యవర్తిత్వంలో చేరవేత
- అది తమకు అంగీకారయోగ్యం కాదన్న ఇరాన్
- బాబ్ ఎల్-మండబ్ జలసంధిపైనా దాడులు చేస్తామని హెచ్చరిక
- పశ్చిమాసియా వ్యాప్తంగా కొనసాగిన దాడులు

ఈకబురు, దుబాయ్: పశ్చిమాసియాలో పరిస్థితులు నానాటికీ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్‌తో చర్చలకు ముందుకొచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. యుద్ధాన్ని నిలిపివేసేందుకు 15 పాయింట్ల ప్రణాళికను తాజాగా ఆ దేశం ముందుంచారు. అణ్వస్త్ర తయారీ ప్రణాళికలను టెహ్రాన్ ఉపసంహరించుకోవడం, అంతర్జాతీయ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని ఎప్పుడూ తెరిచి ఉంచడం వంటి కీలకాంశాలు అందులో ఉన్నాయి. అయితే ఆ ప్రణాళికను ఇరాన్ తిరస్కరించింది. తమపై ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయడం, గల్ఫ్‌లో అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ మూసివేయడం వంటి తమ డిమాండ్లను అంగీకరిస్తేనే యుద్ధం ఆపుతామని బదులివ్వడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి షాకిచ్చింది

మిగతా 2లో

# నో స్టాక్ బోర్డులతో బెంబేలు




## పెట్రోల్ కొరత భయంతో బంకుల వద్ద బారులు తీరుతున్న వాహనదారులు

- కొన్నిచోట్ల యాజమాన్యాల 'నో స్టాక్' బోర్డులు
- పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన
- సోషల్ మీడియాలో వార్తలు, వదంతులతో కలవరం
- కిక్కిరిసిన బంకుల్లో పడిగాపులు
- అవసరం లేకున్నా ట్యాంకులు నింపుకుంటున్న వైనం
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు
- 'నో క్రెడిట్', 'అడ్వాన్స్ పేమెంట్' పద్ధతితో కొన్ని బంకులు మూత

ఈ-కబురు,హైదరాబాద్:

ఇంధనం సెగ రాష్ట్రంలోని వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆయిల్ కొరత వార్తలు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే దేశంలో ఎక్కడా చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే విషయం పదేపదే చెబుతోంది. ఆయిల్ కంపెనీలు సైతం సరిపడా డీజిల్, పెట్రోల్ నిల్వలున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటనలిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. హైదరాబాద్ మహానగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గత రెండు మూడురోజులుగా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులుతీరి కన్పిస్తున్నారు. గంటలకొద్దీ పడిగాపులు పడుతున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు కిక్కిరిసి ఉంటున్నాయి. కొన్ని బంకులు నిరాటంకంగా పని చేస్తుంటే.. కొన్నిచోట్ల మాత్రం బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కన్పిస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం, చమురు, సహజ వాయువుల కొరత వార్తల నేపథ్యంలో ఈ నో స్టాక్ బోర్డులు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాహనదారులు అవసరం ఉన్నా, లేకపోయినా డీజిల్, పెట్రోల్ ట్యాంక్ నిండా నింపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఏరోజు కారోజు ఇంధనం నింపుకునే క్యాబ్ డ్రైవర్లు, ఇతర గిగ్ వర్కర్లు, సామాన్య ప్రజలు కూడా ఎంతో కొంత అదనంగా ట్యాంకు నింపుకోవాలని చూస్తుండటంతో తెరిచి ఉన్న బంకుల వద్ద క్యూలు పెరిగిపోతున్నాయి. కొందరు సీసాలు, పెద్దపెద్ద క్యాన్లు, డ్రమ్ముల్లో సైతం ఇంధనం నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని బంకులు మూతపడి కన్పిస్తుండటంతో వాహనదారుల్లో ఆందోళన రెట్టింపవుతోంది. బంకులు మూత పడి ఉండటానికి 'నో క్రెడిట్' సమస్య ప్రధాన కారణమని తెలుస్తుండగా..

మిగతా 3లో



## మీరేమైనా రాజులా

.. ఆ చిన్నారిని స్టేషన్‌కు రప్పిస్తారా?: అత్యాచార కేసులో సుప్రీం ఆగ్రహం

ఈ కబురు: నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటనలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఏమాత్రం సున్నితత్వం లేకుండా బాలిక, ఆమె తల్లిదండ్రులతో వ్యవహరించారని గురుగ్రామ్ పోలీసులపై మండిపడింది. క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన తీరును తప్పపడుతూ.. ఇది అత్యంత దారుణమైన ప్రవర్తన అని,

3



2

## నిలకడగా సోనియా ఆరోగ్యం

ఈ-కబురు,ఢిల్లీ: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ(79) ఆరోగ్యం నిలకడగా ఉందని ఆమెను పర్యవేక్షిస్తున్న డాక్టర్లు తెలిపారు.

# అసెంబ్లీలో 'ఇప్పపువ్వు సారా' దుమారం



- ఇప్పపువ్వు సారాకు ఇందిరమ్మ పేరు పెట్టొద్దన్న బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి
- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, వాకిటి
- ఆ పదాలు తొలగించేలా స్పీకర్ రూలింగ్ ఇవ్వాలన్న శ్రీధర్‌బాబు
- ఆ వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్

ఈకబురు,హైదరాబాద్: శాసనసభలో ఇప్పపువ్వు సారా అంశం చర్చ తీవ్ర దుమారం రేపింది. ఇప్పపువ్వు సారా ఉత్పత్తి చేస్తే.. ఆ పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టొద్దని, మంచి పేరు పెట్టాలంటూ బీజేపీ సభ్యుడు రాకేశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. దీనిపై మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడమేకాక.. బీజేపీ సభ్యుడు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

# దృఢ సంకల్పంతో సంస్కరణలు



- బడ్జెట్‌లో మధ్య తరగతికి, ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహకాలు
- లోక్‌సభలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

ఈకబురు,న్యూఢిల్లీ: 2016–17 కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజల సంక్షేమంతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) కోసం అనే ప్రోత్సాహకర చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సంస్కరణలను తప్పనిసరి పరిస్థితుల వల్ల కాకుండా.. దృఢ సంకల్పంతో, పూర్తి స్పష్టతతో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సంస్కరణల విషయంలో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందన్నారు.

మిగతా 2లో



## ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!

- సిద్దిపేటలో రేవంత్‌రెడ్డి నాపై పోటీచేయాలని ఆహ్వానిస్తున్నా: హరీశ్
- తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్ మళ్లీ సీఎం కాలేడు
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది బీఆర్ఎస్సే, సీఎం కేసీఆరే
- నియోజకవర్గాల పునర్విభజన,మహిళా రిజర్వేషన్లతో మాకు లాభమే
- బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి చేరికపై వేచిచూడండి..

02



## మనది దళారీ దేశం కాదు

ఈ కబురు, ఢిల్లీ: మనది పాకిస్థాన్‌లాంటి దళారీ దేశం కాదని కేంద్ర సర్కారు వ్యాఖ్యానించింది.

03

## పేదోడి ఇంటి కల నిజం చేసింది వైఎస్సార్

- ఆయన హయాంలోనే 21 లక్షల ఇళ్లు : మంత్రి పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంప్రతిష్ఠాత్మకం... ఏప్రిల్ మొదటి వారంలో 1.12 లక్షల ఇళ్లిస్తాం
- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక... స్థానికసర్పంచ్‌లకూ పూర్తి అధికారం
- ఇళ్లలో ఉండకుంటే ఇతరులకు కేటాయింపు... ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్



02



## నేతన్నలను ఆదుకోవాలి

- విద్యుత్ బకాయిలు, సర్‌ఛార్జీలు రద్దు చేయాలి
- భట్టి, తుమ్మలకు కేటీఆర్ వినతి

02



## పర్యాటకులు పెరిగేలా ప్రణాళికలు

- బారువ నుంచి నెల్లూరు వరకూ బీచ్‌ల అభివృద్ధి
- పర్యాటకుల కోసం హోటళ్లు, హోంస్టేలు పెంచేలా కార్యాచరణ
- కారావాన్ పార్కులు... టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు
- పర్యాటక ప్రోత్సాహకానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ
- పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 3లో



## వీవీపీ విలీనానికి సభ ఏకగ్రీవ ఆమోదం

ఈ కబురు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్(వీవీపీ)ని ప్రభుత్వంలో విలీనం చేసుకుని ప్రత్యేక డైరెక్టరేట్‌గా ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాయి

03

## 'అనర్హత'పై వివరణ ఇవ్వండి



- స్పీకర్, ఏడుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లు విచారించిన సీజే ధర్మాసనం
- తదుపరి విచారణ ఏప్రిల్ 16కు వాయిదా

ఈ-కబురు, హైదరాబాద్: అనర్హత పిటిషన్లపై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పులను సవాల్ చేస్తూ పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై వివరణ ఇవ్వాల్సిందిగా స్పీకర్ కమ్ ట్రిబ్యునల్‌ను, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేసింది.

03

## అవమానాలు భరించలేకే పార్టీని వీడుతున్నా..

- ఫిరాయింపుదారులతో అసలైన కార్యకర్తలకు అన్యాయం
- అనుచరులతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

ఈకబురు,జగిత్యాల, : కాంగ్రెస్‌లో 20 నెలలుగా తనకు జరుగుతున్న అవమానాలు భరించలేక పార్టీని వీడుతున్నట్లు మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం జగిత్యాలలో తన అనుచరులతో నిర్వహించిన సమావేశంలో ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన పార్టీని వీడటం బాధాకరమే అయినా అధికారంలో ఉన్నా జెండా మోసిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుండటంతో బయటకు రాక తప్పడం లేదన్నారు.



02

## అసెంబ్లీలో 'ఇప్పపువ్వు సారా' దుమారం

ఇందిరాగాంధీని అవమానించేలా మాట్లాడిన రాకేష్ రెడ్డి మాటలను రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్ స్థానంలో ఉన్న ప్యానెల్ స్పీకర్ బాలూనాయక్‌ను శ్రీధర్‌బాబు కోరారు. అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం రావడంతో రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్యానల్ స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

ఇప్పపువ్వుకు చేయూత ఇవ్వండి

ప్రత్యేక అంశంలో భాగంగా జడ్చర్ల శాసన సభ్యుడు అనిరు□ద్‌రెడ్డి ఇప్పపువ్వు సారా తయారీ, మార్కెటింగ్, టర్నోవర్‌పై ఉదాహరణలతో సభలో మాట్లాడారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో అధిక విస్తీర్ణంలో ఉన్న ఇప్పపువ్వు చెట్ల ద్వారా 200 మెట్రిక్ టన్నుల ఇప్పపువ్వు ఉత్పత్తి అవుతోందన్నారు. దీంతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేయొచ్చని, విదేశాల్లో ఇప్పటికే రూ.లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోందని చెప్పారు.

దీనికి ప్రభుత్వం చేయూత ఇస్తే ఎన్నో గిరిజన కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందనగా.. పలువురు సభ్యులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పైడి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కల్తీ కల్లు, ఆల్ప్రాజోలమ్ కలిపిన మత్తు పానీయాలు తాగి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా రసాయనాలు లేని సాధారణ పద్ధతిలో తయారు చేసే ఇప్పపువ్వు సా రాను ప్రభుత్వం అనుమతించాలని సూచిస్తూ... ఈ ఉత్పత్తికి ఇందిరమ్మ పేరు మాత్రం పెట్టొద్దనడంతో సభలో దుమారం రేగింది. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్‌కలగజేసుకుంటూ ఇందిరాగాంధీ పేరును ప్రస్తావిస్తూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని, ఆమెను అవమానిస్తున్నా రని మండిపడ్డారు. సారా గురించి మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేరు ఎలా ప్రస్తావిస్తారని, తక్షణమే ఆయన సభకు క్షమాపణ చెప్పాలన్నారు. వాజ్‌పేయిలాంటి వ్యక్తి ఇందిరాగాంధీని ఉక్కుమహిళగా ప్రస్తావించారని, అలాంటి మహి ళ పట్ల హేళనగా మాట్లాడటం అభ్యంతరకరమన్నారు.

ఆయన తీరు సరికాదు..

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. మహిళల పట్ల ఆయనకు గౌరవం లేనట్టుందని, బాధ్యత గల పదవిలో ఉండి, సభలో ఇలా వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ రాకేష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. ఇంతలో బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి కలగజేసుకుంటూ రాకేశ్‌రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని, క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రాకేష్ రెడ్డి వ్యాఖ్యలను సమర్థించేలా బీజేఎల్పీ నేత వ్యవహరిస్తోన్న తీరు సరికాదని శ్రీధర్‌బాబు అన్నారు. ఇంతలో స్పీకర్ జోక్యం చేసుకుంటూ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని రాకేష్ రెడ్డికి సూచించారు. ఒక అంశాన్ని పట్టుకుని అదేపనిగా సభా సమయాన్ని వృథా చేయడం సరికాదని, అభ్యంతరకరమైన అంశాలను స్పీకర్ తొలగించి సభను కొనసాగించాలని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉప నాయకుడు హరీశ్‌రావు సూచించారు. ఇందిరమ్మ పేరునే కాదు.. ఎవరినీ కించపరిచేలా మాట్లాడవద్దన్నారు. దీనిపై రాకేష్ రెడ్డి వివరణ ఇస్తూ తాను తప్పుగా మాట్లాడలేదని, సభ్యులు నొచ్చుకుని ఉంటే వ్యాఖ్యలు వెనక్కు తీసుకుంటున్నానని, ఆ వ్యాఖ్యలు రికార్డు నుంచి తొలగించాలనడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## దృఢ సంకల్పంతో సంస్కరణలు



ఆర్థిక బిల్లు- 2026పై లోక్‌సభలో జరిగిన చర్చకు మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం సమాధానమిచ్చారు. 2026-27 ఆర్థిక సంవత్సరం జీడీపీలో ద్రవ్యలోటు 4.3 శాతానికి తగ్గిపోతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2021లో ఇది 9.3 శాతంగా ఉందన్నారు. దేశంలో అప్పులు-జీడీపీ నిష్పత్తి కూడా తగ్గిపోతోందని, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలను పరిశీలిస్తే మన దగ్గరే ఈ నిష్పత్తి తక్కువగా ఉందని వివరించారు.

ఐదు కీలక సూత్రాలపై ఆర్థిక బిల్లు ఆధారపడి ఉన్నట్లు స్పష్టంచేశారు. విశ్వాసం ఆధారిత పన్నుల వ్యవస్థ, ప్రజల సులభతర జీవనం, రైతుల ఎంఎస్‌ఎంఈలు, సహకార సంఘాల సాధికారత, దేశాన్ని గ్లోబల్ బిజినెస్ హబ్‌గా తీర్చిదిద్దడం, నిరాటంకమైన వాణిజ్య సదుపాయాలు, కస్టమ్స్ సంస్కరణలే ఈ బిల్లు ఆధారమని వెల్లడించారు. బడ్జెట్ లో మధ్యతరగతిని విస్మరించారంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను నిర్మలా సీతారామన్ కొట్టిపారేశారు.

ఫైనాన్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఫైనాన్స్ బిల్లు-2026కు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలియజేసింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 32 సవరణలు ఆమోదం పొందాయి. సభలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. దీంతో లోక్‌సభలో బడ్జెట్‌కు సంబంధించి అనుమతుల ప్రక్రియ ముగిసింది. ఫైనాన్స్ బిల్లును శుక్రవారం రాజ్యసభలో ఆమోదించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి రిజిజు తెలిపారు. గురువారం సెలవు కాబట్టి శుక్రవారం ఫైనాన్స్ బిల్లుపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

## అవమానాలు భరించలేకే పార్టీని వీడుతున్నా..



. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చినపుడు తాను ఎమ్మెల్సీగా ఉన్నానని, మండలిలో పార్టీ నుంచి ఏకైక సభ్యుడినైన తాను మంత్రి పదవికి అర్హుడిగా కనిపించలేదా అని ప్రశ్నించారు. అయినా రెండున్నరేళ్లలో తాను ఏ పదవినీ ఆశించలేదన్నారు. భారాసకు చెందిన ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకొని అసలైన కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. నియోజకవర్గ పరిస్థితులపై 2024 అక్టోబరులో లేఖ రాసినప్పటికీ పట్టించుకోలేదని, ముఖ్య కార్యకర్త హత్య జరిగినా సీఎం కనీసం మాటవరసకైనా సానుభూతి వ్యక్తం చేయలేదన్నారు. పురపాలిక ఎన్నికల్లో భారాస ఎమ్మెల్యే సూచించిన 30 మందికి కాంగ్రెస్‌తో సంబంధం లేకున్నా పార్టీ టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు స్వతంత్రులుగా ఎన్నికైతే ఛైర్‌పర్సన్ పదవిని కూడా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తికే ఇచ్చారన్నారు. నామినేటెడ్ పోస్టులు సైతం పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం లేదని, ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు జీవన్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన రాజీనామా లేఖను జీవన్‌రెడ్డి చూపించారు. ఆయనతో పాటు సమావేశానికి హాజరైన నాయకులు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

**రేవంత్‌పైనే పోరాటం**

ఇకపై ముఖ్యమంత్రి రేవంత్‌పైనే తాను పోరాటం చేస్తానని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను చంద్రబాబు, కేసీఆర్‌లపై పోరాడానని, వారికన్నా ప్రస్తుత సీఎం ఎక్కువేం కాదన్నారు. కొందరు ముఖ్యమంత్రి కావడానికే పార్టీలో చేరుతున్నారని, తానెప్పుడూ ఆ పదవి కావాలని కోరుకోలేదని పేర్కొన్నారు. వేరే పార్టీ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా చేశారని, 20 నెలల్లో ఆయన ఇచ్చిన సలహాలేమిటో చెప్పాలని ప్రశ్నించారు. వేం నరేందర్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలేమిటో వెల్లడించాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్లలో సునీతారెడ్డికి టికెట్ ప్రకటించి భారాసకు చెందిన మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డికి ఇచ్చారని ఆ ప్రభావం సికింద్రాబాద్ సహా సీఎం సొంత జిల్లా మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంపై పడిందని జీవన్‌రెడ్డి ఆరోపించారు.

# ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!



ఈకబురు,హైదరాబాద్: : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో పోటీ చేసి గెలిచే వారికి మంత్రి పదవి ఇస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పందించారు. 'ఎవరో ఎందుకు.. నువ్వే పోటీచెయ్.. సిద్దిపేటలో నా మీద పోటీ చేయాల్సిందిగా రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్నా'అని వ్యాఖ్యానించారు. రేవంత్ తలకిందులుగా తపస్సు చేసినా తిరిగి సీఎం కాలేడన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ సీఎం అవుతారని జోస్యం చెప్పారు. రేవంత్ పనితనం చూసి ఓటు వేసేందుకు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సిద్ధంగా లేదని దుయ్యబట్టారు. శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో హరీశ్‌రావు బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

జీవన్‌రెడ్డి చేరికపై వేచిచూడండి

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా, బీఆర్ఎస్‌లో చేరికకు సంబంధించి స్పందిస్తూ 'వేచి చూడండి.. కొన్ని చెప్తే బాగుండవు.. చూస్తేనే బాగుంటాయి'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. 'అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను స్వాగతిస్తాం. మహిళా రిజర్వేషన్లపై గతంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాదికి ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించి, ప్రగతి దిశగా పనిచేస్తూ నష్టపోతున్నాయి'అని హరీశ్‌రావు చెప్పారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లుపై స్పీకర్‌ను మరోమారు కలుస్తామన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు తాము 15 అంశాలు ప్రతిపాదించినా ఒక్కటీ పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు నోటిఫై చేసి 16,978 మాత్రమే భర్తీ చేసినట్లు ఒప్పుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 36 సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి తొమ్మిదింటికి మాత్రమే అధ్యక్షులను నియమించింది. 17 బోర్డులకు కనీసం కార్యాలయాలు కూడా లేవు'అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు మరో వారం రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.

# డిమాండ్ల యుద్ధం

15 పాయింట్ల ప్రణాళికను ఇరాన్ తిరస్కరించినప్పటికీ.. చర్చలకు దారులు పూర్తిగా ఏమీ మూసుకుపోలేదని అమెరికా పేర్కొంది. మరోవైపు ఇరాన్‌పై వైమానిక దాడులను ఇజ్రాయెల్.. గల్ఫ్‌లో పొరుగు దేశాలపై దాడులను ఇరాన్ బుధవారమూ కొనసాగించాయి.

క్షిపణి, అణ్వాయుధ కార్యక్రమాలే లక్ష్యంగా..

యుద్ధం నిలిపివేతకు రూపొందించిన 15 పాయింట్ల కాల్పుల విరమణ ప్రణాళికను.. మధ్యవర్తిత్వం జరుపుతామంటూ ముందుకొచ్చిన పాకిస్థాన్ ద్వారా ఇరాన్‌కు ట్రంప్ చేరవేశారు. ఆ ప్రణాళికలోని పూర్తి వివరాలు బహిర్గతం కాలేదు. అయితే ప్రధానంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలు, అణ్వాయుధ తయారీ ప్రణాళికలను అడ్డుకోవడమే లక్ష్యంగా దాన్ని తయారుచేసినట్లు తెలుస్తోంది.

ట్రంప్ ప్రణాళికలో కీలకాంశాలివీ..

అణ్వస్త్రాల తయారీలో తనకున్న సామర్థ్యాలను ఇరాన్ పరిత్యజించాలి.యురేనియం శుద్ధి ప్రక్రియను ఆపేయాలి. భవిష్యత్తులో అణ్వాయుధాలను తయారుచేయబోమని టెహ్రాన్ హామీ ఇవ్వాలి. ఇప్పటికే 60% శుద్ధిచేసిన సుమారు 450 కిలోల యురేనియాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ)కు అప్పగించాలి.

నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోల్లోని ప్రధాన అణుకేంద్రాలను తొలగించాలి. ఆ ప్రాంతాల్లో తనిఖీల కోసం ఐఏఈఏకు పూర్తిస్థాయి ప్రవేశం కల్పించాలి.

హర్మూజ్ జలసంధిని ఎప్పుడూ తెరిచే ఉంచాలి.

టెహ్రాన్ తన అనుబంధ సాయుధ ముఠాలైన హెజ్‌బొల్లా, హమాస్, ఇరాకీ మిలిషియాలకు నిధులు, ఆయుధాల సరఫరాను నిలిపివేయాలి.

ఇరాన్ తన అమ్ములపొదిలో ఉండే బాలిస్టిక్ క్షిపణుల సంఖ్య, వాటి పరిధిపై పరిమితులు విధించుకోవాలి.

భవిష్యత్తులో క్షిపణులను స్వీయరక్షణ కోసం మాత్రమే ఉపయోగించుకోవాలి.

ఒప్పందంపై చర్చించేందుకు వీలుగా నెల రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలి.

పై ప్రతిపాదనలకు అంగీకరిస్తే.. ఇరాన్‌పై అంతర్జాతీయ ఆంక్షలను అమెరికా పూర్తిగా ఎత్తివేస్తుంది. విద్యుదుత్పత్తి వంటి పౌర అణు కార్యక్రమాల్లో టెహ్రాన్‌కు అండగా నిలుస్తుంది. బుషెహర్ ప్లాంట్‌లోనూ విద్యుదుత్పత్తికి సహాయం చేస్తుంది.

ఇరాన్ ససేమిరా

ట్రంప్ ప్రణాళిక తమకు అందినట్లు ధ్రువీకరించిన ఇరాన్.. దాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధం ముగించాలని తాము కోరే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై పరిమితి విధించడం వంటి కొన్ని ప్రతిపాదనలు తమకు ఎప్పటికీ అంగీకారయోగ్యం కావని టెహ్రాన్ చెబుతున్నట్లు తెలుస్తోంది.

టెహ్రాన్ డిమాండ్లు ఇవీ..

గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ మూసివేయాలి. ప్రస్తుత యుద్ధంలో జరిగిన నష్టానికి ఆర్థిక పరిహారం చెల్లించాలి.

హెజ్‌బొల్లాపై దాడులను ఇజ్రాయెల్ నిలిపివేయాలి.

హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకల నుంచి రుసుములు వసూలు చేసుకునేందుకు అనుమతించాలి.

హర్మూజ్ టెహ్రాన్ నియంత్రణలో ఉండేలా ఒక కొత్త విధానాన్ని తీసుకురావాలి. మళ్లీ దాడులకు దిగబోమని స్పష్టమైన హామీలు ఇవ్వాలి.

ఇరాన్‌పై ఉన్న అన్ని ఆంక్షలను ఎత్తివేయాలి.

సంప్రదింపులు కొనసాగుతున్నాయి: ట్రంప్

అంతకుముందు యుద్ధం నిలిపివేతపై ఇరాన్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం శ్వేతసౌధంలో మాట్లాడుతూ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, తన అల్లుడు జేర్డ్ కుష్నర్ చర్చల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇరాన్ తరఫున ఎవరు చర్చల్లో పాల్గొంటున్నారో మాత్రం తెలియజేయలేదు. అణ్వాయుధాలను ఎప్పటికీ తయారుచేయకుండా ఉండేందుకు ఇరాన్ అంగీకరించినట్లు కూడా ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

హర్మూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ నుంచి తమకు చాలా పెద్ద బహుమతి అందిందంటూ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్ మాకు ఒక బహుమతి ఇచ్చింది. అది చాలా పెద్దది. దాని విలువ అమూల్యం" అని ఆయన పేర్కొన్నారు. బహుమతి అణు సంబంధమైనది కాదని.. చమురు, గ్యాస్‌తో ముడిపడినదని వ్యాఖ్యానించారు. సంబంధిత పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు.

పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ బుధవారం సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు పాక్ చేస్తున్న దౌత్య ప్రయత్నాల గురించి ఆయనకు వివరించారు.

అమెరికా, ఇరాన్ అధికారులు పాక్ వేదికగా శుక్రవారం ముఖాముఖి చర్చల్లో పాల్గొనేలా చూడాలని మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారు. పాకిస్థాన్ సైన్యాధిపతి ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ అమెరికాఇరాన్ మధ్య చర్చల్లో కీలకంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

మరో 1,000 మంది సైనికులు

పశ్చిమాసియాకు మరింతమంది పారాట్రూపర్లు, మెరైన్లను తరలించేందుకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 82వ ఎయిర్‌బోర్న్ డివిజన్‌కు చెందిన వెయ్యిమంది అమెరికా సైనికులను మూడు రోజుల్లో పశ్చిమాసియాకు పంపనున్నారు. మరో 5 వేలమంది మెరైన్లను తరలించేందుకు కూడా వాషింగ్టన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో అగ్రరాజ్య సైనికులు ఇప్పటికే 50 వేలమంది వరకూ ఉన్నారు.

'ట్రంప్ తనతో తానే చర్చించుకుంటున్నారు'

తమతో చర్చలు జరుగుతున్నాయంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. బహుశా అమెరికా అధ్యక్షుడు తనతో తానే చర్చించుకుంటుండొచ్చంటూ ఎద్దేవా చేసింది. "పశ్చిమాసియా యుద్ధంలో చివరకు అమెరికన్లు, అమెరికన్లతోనే చర్చించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతర్జాతీయ సూపర్‌పవర్‌గా అమెరికా తనను తాను చెప్పుకొంటుంది. అదే నిజమైతే ఈ సంక్లిష్ట పరిస్థితి నుంచి ఆ దేశం బయటపడి ఉండేది. ఓటమికి ఒప్పందం అనే ముసుగు వేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోంది. ట్రంప్ హామీల యుగం ఇక ముగిసింది. అమెరికా అంతర్గత ఘర్షణలు, వైరుధ్యాలు తారస్థాయికి చేరాయి. పశ్చిమాసియా సుస్థిరత కేవలం ఇరాన్ సాయుధ దళాలతోనే సాధ్యమవుతుందని అమెరికా గ్రహించేదాకా ఈ సైనిక ఘర్షణ కొనసాగుతుంది" అని ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయం 'ఖతమ్ అల్‌అంబియా' అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ ఇబ్రహీం జొల్ఫాగరీ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ పెట్టే షరతులను ఇరాన్ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ తమపై దాడులు కొనసాగిస్తే.. వ్యూహాత్మకంగా కీలకమైన బాబ్ ఎల్‌మండబ్ జలసంధిపైనా దాడులు చేస్తామని ఇరాన్ తాజాగా హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఇరాన్ మద్దతున్న హూతీలు గతంలో ఈ జలసంధి వద్ద దాడులు చేశాయి

ఆగని దాడులు

ఇరాన్‌పై దాడులను ఇజ్రాయెల్ బుధవారం కొనసాగించింది. రాజధాని టెహ్రాన్‌లో ప్రభుత్వ భవనాలను లక్ష్యంగా చేసుకొని బాంబుల వర్షం కురిపించింది. వాయవ్య ఇరాన్ నగరమైన ఖాజ్విన్‌లోనూ వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి.

గల్ఫ్‌లో పొరుగుదేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. తమ ఈస్టర్న్ ప్రావిన్సుపైకి దూసుకొచ్చిన 8 డ్రోన్లను ధ్వంసం చేసినట్లు సౌదీ అరేబియా వెల్లడించింది.

ఇరాక్ అంబర్‌ప్రావిన్సులోని హబ్బనియెహ్ ప్రాంతంలో సైనిక ఆసుపత్రిపై జరిగిన వైమానిక దాడిలో ఏడుగురు సైనికులు మృతిచెందారు. 13 మంది గాయపడ్డారు.

కువైట్ పలు డ్రోన్లను కూల్చివేసింది. అయితే ఒక డ్రోన్.. కువైట్ విమానాశ్రయం వద్ద ఓ చమురు ట్యాంకును ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి.

బహ్రెయిన్‌లోనూ క్షిపణి దాడులను అప్రమత్తం చేసే సైరన్ల మోత వినిపించింది.

అమెరికా విమానవాహక యుద్ధనౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌ను లక్ష్యంగా చేసుకొని తాము క్రూజ్ క్షిపణిని ప్రయోగించినట్లు కనిపిస్తున్న ఓ వీడియోను ఇరాన్ విడుదల చేసింది.



## నిలకడగా సోనియా ఆరోగ్యం

ఈ-కబురు,ఢిల్లీ: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ(79) ఆరోగ్యం నిలకడగా ఉందని ఆమెను పర్యవేక్షిస్తున్న డాక్టర్లు తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల ఆరోగ్యపరంగా కొంత ఇబ్బంది పడ్డ ఆమె మంగళవారం ఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. సోనియా ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ బుధవారం వెల్లడించారు. మూత్రనాళ, ఉదర సంబంధిత సమస్యల నిర్ధారణకు పరీక్షలు నిర్వహించనున్నామని, చికిత్స నిమిత్తం మరో రెండు రోజులు సోనియా ఆసుపత్రిలోనే ఉంటారని ఆయన వెల్లడించారు.

## నేతన్నలను ఆదుకోవాలి



ఈ కబురు, హైదరాబాద్: విద్యుత్ సంక్షోభంతో ఇబ్బంది పడుతున్న నేత కార్మికులను ఆదుకోవాలని సిరిసిల్ల ఎమ్మెల్యే, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌ఛార్జిలను మాఫీ చేయాలని అభ్యర్థించారు. బుధవారం శాసనసభ ప్రాంగణంలో ఆయన మంత్రులను కలిసి వినతిపత్రం అందించారు. "భారాస ప్రభుత్వ హయాంలో 25 హెచ్‌పీ వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుంది. ఇప్పుడు విద్యుత్ అధికారులు 2016 నుంచి 2024 వరకు సుమారు 127 ఎస్ఎస్ఐ యూనిట్లపై రూ.19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారు. అది సర్‌ఛార్జిలతో కలిపి రూ.38 కోట్లకు చేరింది. ఈ బకాయిలు చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి. మానవీయ కోణంలో విద్యుత్ భారాన్ని రద్దు చేసి తెలంగాణ నేతన్నలను ఆదుకోవాలి" అని కేటీఆర్ కోరారు. కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి ఎల్.రమణ కూడా ఉన్నారు.

## పేదోడి ఇంటి కల నిజం చేసింది వైఎస్సార్

ఈకబురు, హైదరాబాద్: పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా భావించే సొంతింటి కలను పెద్ద ఎత్తున నిజం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన హయాంలోనే అత్యధికంగా 21 లక్షల ఇళ్లు పేదలకు కట్టించారని తెలిపారు. తిరిగి తమ ప్రభుత్వమే ఈ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తోందని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్ తదితరులు లేవనెత్తిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అంశం సుదీర్ఘ చర్చకు దారితీసింది. అధికార, విపక్ష సభ్యులు ఈ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. వీటన్నింటికీ మంత్రి పొంగులేటి బదులిచ్చారు. పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని తాము ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో దీనికే ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారానికి 1.12 లక్షల ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణం, పంపిణీ పూర్తి చేస్తామన్నారు.

గత ప్రభుత్వ హయాంలో 2,31,206 ఇళ్లు మంజూరు చేశారని, వీటిల్లో 1,62,936 ఇళ్లు కొన్ని మౌలిక వసతులు మినహా పూర్తయినట్లు తెలిపారు. నాణ్యత విషయంలో వచ్చిన ఆరోపణలపై థర్డ్ పార్టీ విచారణ జరుగుతోందని, నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిద్వారా వచ్చే సందేహాలను వెంటనే నివృత్తి చేస్తామన్నారు.

**లబ్ధిదారులు నివాసం ఉండడం లేదు**

ఇళ్లు కేటాయించినా, చాలాచోట్ల లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని మంత్రి తెలిపారు. అధికారులతో దీనిపై ఇటీవల సమీక్షించినట్లు చెప్పారు. దీనిపై 6,500 మందికి నోటీసులిస్తే, 4,500 మంది మాత్రమే స్పందించారని వెల్లడించారు. మరో రెండు నెలల్లో లబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లకపోతే, ఆ ఇళ్లను అర్హులైన ఇతరులకు కేటాయిస్తామన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే కేటాయించిన 12 వేల ఇళ్లలోకి లబ్ధిదారులు వెళ్లలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన ఇళ్లను కూడా లబ్ధిదారులకు కేటాయిస్తామని, పాత కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే ఇతరులకు అప్పగిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు వేసినా, ఆ గ్రామ సర్పంచ్, పట్టణాల్లో వార్డు కౌన్సిలర్లకు అధికారాలుంటాయని చెప్పారు. వారి సిఫారసులను కలెక్టర్ పరిశీలిస్తారని, అంతిమంగా ఇన్‌చార్జి మంత్రి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. బహుళ అంతస్తుల భవనాలు ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రాంతంలో షాపులను అమ్మడం కాకుండా, లీజుకు ఇవ్వాలన్న సభ్యుల ప్రతిపాదనను మంత్రి తోసిపుచ్చారు. లీజుకు తీసుకున్న వ్యక్తి అద్దె కట్టడని, ఖాళీ చేయడని, కొత్త సమస్యలు వస్తాయన్నారు. ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మేసి, ఆ డబ్బును ఆ కాలనీ అసోసియేషన్, మున్సిపాలిటీ, లేదా గ్రామ పంచాయితీ జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామన్నారు. వడ్డీతో అపార్ట్‌మెంట్ నిర్వహణ సాధ్యమవుతుందని చెప్పారు.

**వైఎస్ హయాంలో సంతృప్తి : స్పీకర్**

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పేదలకు ఇచ్చిన ఇళ్లపై ప్రజల నుంచి పూర్తి సంతృప్తి వచ్చిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఇళ్ళ కేటాయింపు, నిర్మాణాలపై శాసనసభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మంత్రి పొంగులేటి బదులిస్తున్న సమయంలోనూ 'రివ్యూ కమిటీ పెడుతున్నారా? లేదా?'అంటూ ఆయన ప్రశ్నించారు. త్వరలోనే సమీక్ష చేపడతామని మంత్రి బదులిచ్చారు.

## మనది దళారీ దేశం కాదు



ఇరాన్‌పై అమెరికా చేస్తున్న యుద్ధాన్ని విరమింపజేయడానికి పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహిస్తోందన్న వార్తల్ని తోసిపుచ్చింది. పాకిస్థాన్‌ను 1981 నుంచి అమెరికా వాడుకుంటోందని, అందువల్ల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను పాక్ చేయడంలో ఎలాంటి కొత్తదనం లేదని తేల్చిచెప్పింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల గురించి విపక్షాలకు చెప్పేందుకు బుధవారం సాయంత్రం పార్లమెంటు సముదాయంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ- అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ మధ్యవర్తిత్వం వహించదని స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అన్ని వర్గాలనూ బాధిస్తున్న యుద్ధాన్ని సత్వరం ముగించాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారని ప్రభుత్వం ఈ సమావేశ వేదికగా వెల్లడించింది.

––మౌనంగా లేం.. స్పందిస్తున్నాం

యుద్ధంపై, దానిలో ఇరాన్ సర్వోన్నత నేతను హతమార్చడంపై ప్రభుత్వం మౌనంగా ఉందని విపక్షాలు చేస్తున్న ఆరోపణల్ని మంత్రులు తోసిపుచ్చారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పందిస్తోందని స్పష్టం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. "ఇరాన్ దౌత్య కార్యాలయం తెరచుకోగానే మన విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి వెంటనే వెళ్లి అక్కడి సంతాపాల పుస్తకంలో సంతకం చేశారు. గల్ఫ్ ప్రాంతంలోని భారతీయుల భద్రతకు, దేశీయ ఇంధన అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోంది. ఇంధన నిల్వలు పుష్కలం. నాలుగు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. మరో ఐదు త్వరలో దాటనున్నాయి. ఇంకో 18 నౌకలు అక్కడికి సమీపంలో నిలిచి ఉన్నాయి" అని కేంద్రమంత్రులు వివరించారు. శ్రీలంక జలాల్లో ఇరాన్ నౌకపై అమెరికా దాడిచేసి ముంచేయడాన్ని మంత్రులు ప్రస్తావిస్తూ- ఆ నౌక మన జలాల్లో ఉంటే కాపాడేవాళ్లమని చెప్పారు. ఇరాన్‌కు చెందిన ఇతర నౌకల్ని, సిబ్బందిని మనం కాపాడటంపై ఆ దేశం కృతజ్ఞతతో ఉందని తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌లకు మనం మంచి స్నేహితులుగా ఉన్నామని చెప్పారు. నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, జె.పి.నడ్డా సహా పలువురు మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నో స్టాక్ బోర్డులతో బెంబేలు



ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీల ప్రకటనలను పట్టించుకోకుండా ప్రజలు ఎక్కడ పెట్రోల్, డీజిల్ దొరుకుతోందో తెలుసుకొని మరీ కొనుగోళ్లు చేస్తుండటంతో తెరిచి ఉన్న బంకులు కిక్కిరిసిపోయి కన్పిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సోమవారం నుంచే..

పశ్చిమాసియాలో యుద్ధం ఎప్పుడో మొదలైనా.. సోమవారం సాయంత్రం నుంచే బంకుల వద్ద డీజిల్, పెట్రోల్ కోసం వాహనదారులు క్యూలు కట్టడం ప్రారంభించారు. ఆ ఫొటోలు టీవీలు, సోషల్ మీడియాలో ప్రసారం కావడంతో చమురు కొరతపై భయాందోళనలు మొదలయ్యాయి. బంకులన్నీ వాహనదారులతో నిండిపోవడం మొదలయ్యింది. మంగళ, బుధవారాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది.

భారీగా పెరిగిన డిమాండ్

ఇంధన కంపెనీల లెక్కల ప్రకారం రాష్ట్రంలోని సుమారు 3,600 పెట్రోల్ బంకులకు సాధారణంగా రోజుకు సగటున 13,752 కిలోలీటర్ల ఇంధనం అవసరం ఉంటుంది. తదనుగుణంగా ఆయిల్ కంపెనీలు సగటున 14,729 కిలోలీటర్లు సరఫరా చేసేవి. కానీ ప్రస్తుతం డిమాండ్ ఒక్కసారిగా 17,246 కిలోలీటర్లకు చేరింది. దీనికి అనుగుణంగా ఆయిల్ కంపెనీలు కూడా సరఫరాను 17,898 కిలోలీటర్లకు పెంచినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

కానీ ఇప్పటికీ కొన్ని బంకులు నోస్టాక్ బోర్డులతో మూతపడి కన్పిస్తున్నాయి. మరికొన్ని బంకులు వాహనాలతో కిక్కిరిసి ఉంటున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల్లో రెట్టింపు స్థాయిలో పెట్రోల్ విక్రయాలు పెరిగినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం విక్రయాలు జరగ్గా, 23న ఇది రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుంది.

వచ్చిన స్టాక్ వచ్చినట్టు ఖాళీ

హైదరాబాద్, రంగారెడ్డితో పాటు మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో కూడా ఇంధనానికి అగచాట్లు ఎదురవుతున్నాయి. పరిశ్రమలు, రవాణా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో డీజిల్ వినియోగం గణనీయంగా పెరిగింది. వినియోగం పెరగడంతో ఉదయం వచ్చిన స్టాక్ అదే రోజు ఖాళీ అవుతోంది. దీంతో పలు పెట్రోల్ బంకులు మధ్యాహ్ననికే 'నో స్టాక్' బోర్డులు పెట్టేస్తున్నాయి.

హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు

హైదరాబాద్ నగరంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉదయం నుంచే వాహనదారులు బంకుల వద్దకు చేరుకోవడంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగాల్సి వస్తోంది. ఐటీ కారిడార్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులన్నీ బుధవారం ఉదయం నుంచే వాహనదారులతో నిండిపోగా, ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేశారు.

గచ్చిబౌలిలోని ప్యారడైజ్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌ను పోలీసులే మూసివేయించినట్లు ఖాన్ అనే వైద్యుడు 'సాక్షి'కి తెలిపారు. కొన్ని బంకుల వద్ద గంటల తరబడి వేచి చూసిన తర్వాత స్టాక్ అయిపోయిందని చెబుతున్న పరిస్థితి ఉంది. దీంతో సాధారణ ప్రజలతో పాటు హైదరాబాద్ నగరంలో వేల సంఖ్యలో ఉన్న ఆన్‌లైన్‌లో ఆహారం, నిత్యావసరాలు, ఇతర వస్తువులు చేరవేసే కార్మికులు, ఉబర్, రాపిడోల వంటి ద్వారా సేవలందించే క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు జిల్లాల్లో సైతం వాహనదారుల్లో ఆందోళన కొనసాగుతోంది.

క్యాన్లలో పెట్రోల్‌తో ప్రమాదం

డీజిల్, పెట్రోల్ కొరత లేదంటున్న ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీలు..ఈ విషయంతో పాటు వాస్తవ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారు ఇబ్బందులు పడకుండా చూడాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్యాన్లలో పెట్రోల్ పోయవద్దని బంకుల యజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా కేవలం అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, క్యాన్లలో నిల్వ ఉంచుకోవడం ప్రమాదకరం, చట్ట విరుద్ధం అని పేర్కొంటున్నారు.

నో క్రెడిట్ ..అడ్వాన్స్ పేమెంట్‌తో అసలు సమస్య!

రాష్ట్రంలో ఇంధనం కొరత లేదని ఆయిల్ కంపెనీలు చెబుతున్నాయి. ఇక డీలర్లు కూడా సంక్షోభానికి కారణం కొరత కాదని, ఆయిల్ కంపెనీలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలేనని పేర్కొంటుండటం గమనార్హం. వారి కథనం ప్రకారం.. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో.. గతంలో ఉన్న 'క్రెడిట్' సౌకర్యాన్ని రద్దు చేసి, 'అడ్వాన్స్ పేమెంట్' పద్ధతిని అమలు చేస్తుండటంతో బంకుల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు లక్షల్లో పేరుకుపోయిన పాత బకాయిలు కూడా సమస్య తీవ్రతకు కారణమవుతున్నట్లు తెలిసింది. పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త స్టాక్ ఇస్తామన్న కంపెనీల నిబంధనతో పలు బంకులు ఆర్డర్లు ఇవ్వలేకపోతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే బంకులు మూతపడుతున్నాయి. నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది చూసి తెరిచి ఉన్న బంకులకు వాహనదారులు రెండు, మూడు రెట్ల ఎక్కువ సంఖ్యలో పోటెత్తుతుండటంతో..క్రెడిట్, ఇతర సమస్యల్లేని ఆ బంకుల్లో స్టాక్ గంటల్లోనే ఖాళీ అవుతోంది.

పెట్రోల్, డీజిల్ కొరత లేదు: పౌరసరఫరాల శాఖ కమిషనర్

'రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు. రాష్ట్రంలో ఇప్పటికీ సుమారు 20 వేల కిలోలీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉంది. సరఫరా వ్యవస్థలో కూడా ఎలాంటి అంతరాయం లేదు. మంగళవారం ఒక్కరోజే 1,500 పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను పంపించాం. వాహనదారులు అనవసరంగా ఎక్కువ పెట్రోల్ నిల్వ చేసుకోవద్దు..' అని పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని, అవసరం లేకుండా ఆయిల్ కొనుగోలు చేయవద్దని (ప్యానిక్ కొనుగోళ్లు) మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఇంధన నిల్వలపై సమీక్ష జరిపారు.

తప్పుడు ప్రచారం నమ్మొద్దు: హైదరాబాద్ సీపీ

'హైదరాబాద్‌లో ఇంధనం కొరత లేదు. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. నగర వ్యాప్తంగా చమురు సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు. కేవలం వదంతుల వల్లే రద్దీ ఏర్పడుతోంది..' అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హెచ్చరించారు. నగరంలో తాజా పరిస్థితిపై బుధవారం టీజీసీసీసీలో వారు సమీక్ష జరిపారు.

**అవసరానికి మించి కొనుగోళ్లతో స్టాక్ ఖాళీ: డీలర్ల సంఘం**

'ఇంధన కొరత అంటూ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుండటంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కడుతున్నారు. మళ్లీ ఆయిల్ దొరుకుతుందో లేదో అని అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో స్టాక్ త్వరగా అయిపోతోంది. ప్రజలు వదంతులు నమ్మొద్దు. ప్యానిక్ కొనుగోళ్లు నిలిపివేయాలి. కంటైనర్లు, సీసాల్లో కూడా తీసుకోకూడదు..' అని తెలంగాణ పెట్రోలియం డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎం.అమరేందర్‌రెడ్డి సూచించారు. 'పాత బకాయిలు చెల్లిస్తేనే ఆయిల్ కంపెనీలు ఇంధనం సరఫరా చేస్తున్నాయి. క్రెడిట్ (ఉద్దెర)లో పెట్రోల్, డీజిల్ ఇవ్వడం లేదు. ఇది కొన్ని బంకులు మూతపడటానికి, తెరిచి ఉన్న చోట క్యూలు పెరగడానికి కారణమవుతోంది..' అని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు.

# పర్యాటకులు పెరిగేలా ప్రణాళికలు



ఈ కబురు, అమరావతి :

రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 1015 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్‌పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జి పైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

--పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బోట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామీని ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని.. ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

# 'అనర్హత'పై వివరణ ఇవ్వండి

**సదరు ఎమ్మెల్యేలకు పిటిషనర్లు వ్యక్తిగతంగా స్పీడ్ పోస్టు ద్వారా నోటీసులు అందించేందుకు అనుమతించింది. తదుపరి విచారణ ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. దానం నాగేందర్ విషయంలో స్పీకర్ తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌కు తాజా పిటిషన్లు జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.**




బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన కాలే యాదయ్య, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, తెల్లం వెంకట్‌రావు, గూడెం మహిపాల్ రెడ్డి, సంజయ్‌కుమార్‌లు కాంగ్రెస్‌లో చేరారని వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌కు బీఆర్‌ఎస్ పిటిషన్లు సమర్పించిన విషయం తెలిసిందే. కాగా ట్రిబ్యునల్ చైర్మన్ హోదాలో విచారణ చేపట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్.. వీరంతా పార్టీ మారలేదంటూ తీర్పునిచ్చారు. దీనిపై రెండు రోజుల క్రితం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రకాశ్‌గౌడ్, వెంకట్‌రావు, గాం□దీ, దానం నాగేందర్, కృష్ణమోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డికి సంబంధించి దాఖలైన ఏడు పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది.

**స్పీకర్ ఆధారాలు పరిగణనలోకి తీసుకోలేదు..**

పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. '2023 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ టికెట్‌పై పోటీ చేసి విజయం సాధించిన సదరు ఎమ్మెల్యేలు తర్వాత కాంగ్రెస్‌లో చేరడం, ఆ పార్టీ కండువాలు కప్పుకోవడం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో కూడా ప్రసారమైంది. దానం నాగేందర్ ఏకంగా 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. వీటన్నిటిపై బీఆర్‌ఎస్ అనేక ఆధారాలు చూపినప్పటికీ స్పీకర్ పరిగణనలోకి తీసుకోలేదు. అవేవీ పరిశీలించకుండానే పిటిషన్లను కొట్టివేశారు. స్పీకర్ తీర్పు రాజ్యాంగ వ్యతిరేకం. పిటిషన్లపై సత్వరమే విచారణ చేపట్టాలి..'అని కోరారు. దీంతో సీజే ధర్మాసనం ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది.

# మీరేమైనా రాజులా




వారిని అగౌరవించడమేనని మందలించింది. ఈ లైంగిక దాడి కేసులో పోలీసుల స్పందన సరిగా లేదని ఆరోపిస్తూ బాధితురాలి తల్లిదండ్రులు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై బుధవారం మరోసారి విచారణ జరిగింది. ''దర్యాప్తులో భాగంగా ఆ చిన్నారి వద్దకు వెళ్లకుండా తననే పోలీసు స్టేషన్‌కు రప్పించడం సిగ్గుచేటు. మీరు బాధితురాలి ఇంటికి ఎందుకు వెళ్లలేదు. మీరేమైనా రాజులా..?'' అని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అలాగే ఈ నేరాన్ని పోక్సో చట్టంలోని సెక్షన్ 6 నుంచి సెక్షన్ 10కి ఎందుకు మార్చారని అడిగింది. సెక్షన్ ఆరు ప్రకారం..నేరం రుజువైతే 20 ఏళ్ల జైలుశిక్ష పడుతుంది. సెక్షన్ 10 కింద అయితే ఆ శిక్షాకాలం 10ఏళ్లే ఉంటుంది. బాలల సంక్షేమ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే సెక్షన్ 10లోకి చేర్చామని హరియాణా పోలీసుల తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ సమాధానం ఇచ్చారు.

**––మతం మారితే ఎస్సీ హోదా కోల్పోయినట్లే**

''బాధితురాలి వాంగ్మూలం కంటే ఈ రిపోర్ట్‌కు ఎలా ప్రాధాన్యం ఇవ్వాలని అనిపించింది. ఆ బాలిక అమాయకత్వాన్ని మీరు నమ్మలేదు. సాక్ష్యం లేదని నిరూపించే ప్రయత్నాలు జరిగాయి. ఒక చిన్నారిపై లైంగిక దాడి ఘటనలో మీ అవగాహన ఇదే అయితే.. చట్టబద్ధ పాలన సంగతేంటి..? ఈ ఘటనపై పోలీసులకు స్పష్టమైన అవగాహన లేదు. అదే ఆందోళన కలిగిస్తోంది. చట్టం పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులను బదిలీ చేయాలి. ఈ కేసులో సీసీటీవీ లేదు.. అదీఇదీ అని చెప్తున్నారు. గత 15 రోజులుగా మీరు ఏం చేస్తున్నారు. మేం ఈ కేసును పరిగణనలోకి తీసుకోగానే.. మీరు అరెస్టులు మొదలు పెట్టారు. అసలు బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఎవరు..? వారి అర్హతలు ఏంటి..? వారిని ఎవరు నియమిస్తారు..?'' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాగే అఫిడవిట్‌లో చిన్నారి పేరు ప్రస్తావించడాన్ని తప్పుపట్టింది. ఈ కేసు దర్యాప్తు కోసం ముగ్గురు సభ్యులతో సిట్ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. గురువారంలోగా కేసు రికార్డులను సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది. విచారణలో నిర్లక్ష్యంపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని పోలీసులకు, బాలల సంక్షేమ కమిటీకి నోటీసులు జారీ చేసింది. అంతేగాకుండా పోక్సో కోర్టుకు కేసును అప్పగించాలని గురుగ్రామ్ జిల్లా న్యాయమూర్తిని ఆదేశించింది.

# వీవీపీ విలీనానికి సభ ఏకగ్రీవ ఆమోదం

ఇప్పటికైనా ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, వైద్యసేవలు మెరుగ్గా అందేలా చూడాలని ప్రతిపక్షాల సభ్యులు సూచించారు. తొలుత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ వీవీపీ ప్రస్తుతం స్వతంత్ర గ్రాంట్ ఇన్ ఎయిడ్ సంస్థగా పనిచేస్తోందని, ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వమే గ్రాంటుగా ఇస్తున్నా ప్రతి నెలా ప్రత్యేకంగా ఆర్థికశాఖ ఆమోదం తీసుకోవడం వల్ల తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు తెలిపారు. వైద్యులతోపాటు, ఇతర సిబ్బంది నియామకాలు, ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నందున దీనిని ప్రత్యేక డైరెక్టరేట్‌గా వైద్యశాఖలో విలీనం చేయడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహేశ్వరంలో గతంలో భారాస హయాంలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలను ఎల్బీనగర్‌కు మారుస్తామని.. మహేశ్వరంలో మరో పెద్ద ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతి 25 కిలోమీటర్లకొక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. హైవేలపై ప్రతి 35 కిలోమీటర్లకొక ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు రూ.400 కోట్లు కేటాయించామని, రెండు నెలల్లో వీటి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోని ఐదు జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో పీజీ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశాఖలో 2023 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు 9,572 పోస్టులు భర్తీ కాగా, మరో 7,267 పోస్టులు భర్తీ దశలో ఉన్నాయని 2027లో మరో 2,929 పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని వెల్లడించారు. భారాస సభ్యుడు హరీశ్‌రావు మాట్లాడుతూ ఈ బిల్లును తమ పార్టీ స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 'ఆశావర్కర్లు జీతాలు రాక ధర్నాలు చేస్తున్నారు. వారిని కూడా ఈ డైరెక్టరేట్ పరిధిలోకి తీసుకొస్తారా లేదా చెప్పాలి. వారికి నెలకు రూ.18 వేల వేతనం చెల్లిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయడం లేదు. భారాస హయాంలో అమలైన కేసీఆర్ కిట్ పథకం నిలిపివేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 20 శాతం తగ్గాయి. సిద్దిపేటలో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీల నిర్మాణ పనులు భారాస హయాంలో 90 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం చేయాలని పలుమార్లు ఇదే సభలో చెప్పినా చేయలేదు' అని విమర్శించారు. భారాస ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీని ఎల్బీనగర్‌కు మార్చవద్దని



కోరారు. భారాస సభ్యుడు కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సంజీవరెడ్డి, మజ్లిస్ సభ్యుడు జాఫర్ మాట్లాడారు.

--ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: భాజపా

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలని భాజపా సభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు సూచించారు. కిందిస్థాయి ఆస్పత్రుల్లో ఉద్యోగాల్లో చేరిన డాక్టర్లు పీజీ మెడికల్ సీట్లు రాగానే వెళ్లిపోతున్నందున మళ్లీ వెంటనే ఖాళీలు ఏర్పడుతున్నాయన్నారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లును తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు.



## రెండో రోజూ లాభాల్లో..
## సెన్సెక్స్ 1200 పాయింట్లు జంప్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో యుద్ధం ముగింపు దిశగా సంకేతాలు, చమురు ధరలు తగ్గడం వంటి పరిణామాలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ కూడా రాణించింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ లాభపడ్డాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.8 లక్షల కోట్లు పెరిగి రూ.431 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,652.01 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,068.45) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,849.76 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1205 పాయింట్ల లాభంతో 75,273.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 394.05 పాయింట్ల లాభంతో 23,306.45 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.96గా ఉంది. సెన్సెక్స్30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, టైటాన్, ఇండిగో కంపెనీల షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టీసీఎస్, బీఈఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 99 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

బంగారానికి మళ్లీ గిరాకీ..

అటు తాజా పరిణామాలతో బంగారం ధరకు మళ్లీ రెక్కలొచ్చాయి. బుధవారం అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 4,554 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. అటు ఔన్సు వెండి ధర 72 డాలర్లకు పైనే కొనసాగుతోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో (బుధవారం సాయంత్రం 4 గంటలకు) 24 క్యారెట్ల మేలిమి 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.1.50 లక్షల వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ.2.40 లక్షలు

# పీఎన్‌జీకి మారకుంటే ఎల్‌పీజీ సరఫరా కట్
## కేంద్రం ఉత్తర్వులు



దిల్లీ: దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడంతో పాటు గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ నాచురల్ గ్యాస్ (PNG) అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆ కనెక్షన్‌కు మారకపోతే, 3 నెలల తర్వాత వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని నిర్ణయించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్‌పీజీకి కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పీఎన్‌జీని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిత్యావసరాల చట్టం కింద కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ మార్చి 24న ఉత్తర్వులు జారీ చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్స్ బుక్ చేసే అవసరం తప్పుతుంది. 24 గంటల గ్యాస్ సరఫరా కొనసాగుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు పీఎన్‌జీకి మారేవారికి ప్రోత్సాహాలు ఇస్తామని ప్రకటిస్తున్నాయి. అయితే, ఏదైనా సాంకేతిక కారణం వల్ల ఇంటికి పైపులైన్ కనెక్షన్ ఇవ్వడం సాధ్యం కాని సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సప్లయ్ కొనసాగుతుంది. అది కూడా పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ (NOC) పొందాల్సి ఉంటుంది.

పైప్‌లైన్ గ్యాస్‌కు నిర్మాణాలను వేగవంతం చేయడానికి కేంద్రం కొన్ని చర్యలు చేపట్టింది. పైప్డ్ గ్యాస్‌లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాల్సి ఉంటుంది. అలాగే, నిర్దేశించిన దానికంటే అధిక ఫీజులు వసూలు చేయకూడదు. అలానే, హౌసింగ్ సొసైటీలు లేదా భూ యజమానులు కూడా పైపులైన్ వేయడానికి అడ్డుచెప్పకూడదు. ఒకవేళ అడ్డుకుంటే, ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేస్తామని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.



## అదనపు ఛార్జీలు వసూలు చేయొద్దు..! హోటళ్లు, రెస్టరంట్లకు సీసీపీఏ హెచ్చరిక

దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ కొరత దృష్ట్యా కొన్ని హోటళ్లు, రెస్టరంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి ఎల్‌పీజీ ఛార్జీలు, ఇంధన వ్యయం పేరుతో అదనంగా వసూలు చేయడం చట్టవిరుద్ధమని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) స్పష్టం చేసింది. అదనంగా సర్వీస్ ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హోటళ్లు, రెస్టరంట్లను హెచ్చరించింది.

"కొన్ని హోటళ్లు, రెస్టరంట్లు వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదులతోపాటు మీడియాలోనూ వార్తలు వస్తున్నాయి. మెనూలో పేర్కొన్న వాటికంటే అదనంగా వసూలు చేయవద్దు. అందులో పేర్కొన్నవే తుది ధరలు. అదనపు ఛార్జీల పేరుతో వినియోగదారులను ఇబ్బంది పెట్టకూడదు. వినియోగదారుల చట్టం మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు" అని సీసీపీఏ పేర్కొంది.

# ఫార్ములా స్టైల్ కార్..
# 2.8 సెకన్లలో 0-96 kmph వేగం!



అమెరికా స్టార్టప్ కంపెనీ రైన్ మోటర్స్ ఆటో మొబైల్ రంగంలో వినూత్న డిజైన్‌తో ఓ కారును విడుదల చేసింది. ఫార్ములా 1 రేసింగ్ కారు తరహాలో ఎఫ్‌పీ3 అనే కారును (Ryn FP3 Formula car) విడుదల చేసింది. అమెరికా రిజిస్ట్రేషన్ నిబంధనలను అనుసరించి త్రీవీలర్‌గా వస్తోంది. అవసరాన్ని బట్టి 4 వీలర్‌గా కన్వర్ట్ చేసుకోవచ్చని కంపెనీ చెబుతోంది.

ఇందులో సుజుకీ హయబుసా 1,340 సీసీ ఫోర్ సిలిండర్ ఇంజిన్ అమర్చారు. ఇది 10,500 rpm వద్ద 210 hp, 9,800 rpm వద్ద 163 Nm టార్క్‌ను విడుదల చేస్తుంది. సిక్స్ స్పీడ్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తోంది. దీని బరువు 517 కేజీలు. ఫైబర్‌గ్లాస్ బాడీతో వస్తోంది. ఇది 2.8 సెకన్లలోనే 096 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఎఫ్‌పీ3 బేస్ మోడల్ 78,499 డాలర్లుగా కంపెనీ నిర్ణయించింది. అంటే దేశీయ కరెన్సీ ప్రకారం రూ.73.72 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. టర్బో ఛార్జింగ్ మోడల్ ధర లక్ష డాలర్లుగా కంపెనీ నిర్ణయించింది. అంటే దీని ధర రూ.95.32 లక్షలుగా ఉంటుంది. ఎర్లీ యాక్సెస్ డెలివరీలను ఈ ఏడాది నవంబరులో, వచ్చే ఏడాది లాంచ్ ఎడిషన్‌ను తీసుకొస్తారు.

## రష్యా నుంచి 60 మిలియన్ బ్యారెళ్ల చమురు భారత్‌కు..!




పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో.. దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు భారత్ (India) తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అందులోభాగంగా భారత రిఫైనరీలు రష్యా నుంచి దాదాపు 60 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇది వచ్చే నెలలో డెలివరీ కానున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ తన కథనంలో పేర్కొంది. దాని ప్రకారం.. బ్రెంట్ క్రూడ్ ధర కంటే బ్యారెల్‌కు 515 డాలర్లు అధికంగా చెల్లించి మరీ భారత రిఫైనరీలు ఈ చమురును బుక్ చేసినట్లు తెలిపింది. ఈ మొత్తం ఫిబ్రవరిలో చేసిన చమురు కొనుగోళ్ల కంటే రెట్టింపు అని వెల్లడించింది. రష్యా చమురు (Russian oil)పై ఉన్న ఆంక్షలను ఇటీవల అమెరికా ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజా కొనుగోళ్లు జరిగినట్లు పేర్కొంది. హర్మూజ్ జలసంధి (Strait of Hormuz) వద్ద నౌకల రవాణాపై సంక్షోభం కొనసాగినంత కాలం.. రష్యా చమురుపై మినహాయింపులను యూఎస్ పొడిగించే అవకాశం ఉందని భారత అధికారులు భావిస్తున్నట్లు తెలిపింది. అయితే, ఈ చమురు కొనుగోళ్లకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను కూడా యూఎస్ ఎత్తివేసిన నేపథ్యంలో ఆ దేశ చమురును కూడా భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 5 మిలియన్ బ్యారెళ్ల ఇరాన్ చమురును నేషనల్ ఇరానియన్ ఆయిల్ కో (ఎన్ఐఓసీ) నుంచి కొనుగోలు చేసినట్లు వెల్లడించాయి.

## క్రెడ్‌లో కొత్త సదుపాయం.. బయోమెట్రిక్‌తో పేమెంట్స్

CRED

దిల్లీ: ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ క్రెడ్ (CRED) తన యాప్‌లో కొత్త సదుపాయాన్ని తీసుకొచ్చింది. ఫేస్ లేదా ఫింగర్‌ప్రింట్ వినియోగించి రూ.5వేలు వరకు చెల్లింపులు చేసుకునే వెసులుబాటును తీసుకొచ్చింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో (NPCI) కలిసి ఈ ఫీచర్‌ను అభివృద్ధి చేసింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు క్రెడ్ ఓ ప్రకటనలో పేర్కొంది.

క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులు, యుటిలిటీ పేమెంట్స్, మర్చంట్ లావాదేవీలు, వ్యక్తులకు నగదు పంపించేటప్పుడు ఈ బయోమెట్రిక్ అథంటికేషన్ సదుపాయం పనిచేస్తుందని క్రెడ్ పేర్కొంది. ముఖ్యంగా పిన్ నంబర్ బయటకు పొక్కకుండా ఒక భద్రతా ఫీచర్‌గా పనికొస్తుందని క్రెడ్ తెలిపింది. పైగా పిన్ మరిచిపోవడం, తప్పుగా ఎంటర్ చేయడం వంటి పొరపాట్లను బయోమెట్రిక్ సాయంతో అధిగమించొచ్చని పేర్కొంది. ఎన్‌పీసీఐకి చెందిన భీమ్ సైతం ఈ సదుపాయాన్ని తీసుకొచ్చింది.

## 100 విమానాశ్రయాల అభివృద్ధి..
# రూ.28,840 కోట్లతో ఉడాన్ స్కీమ్

దిల్లీ: దేశంలో చిన్న నగరాలకూ విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు అమలు చేస్తున్న ప్రాంతీయ అనుసంధానత పథకాన్ని (ఉడాన్) కేంద్ర ప్రభుత్వం సవరించింది. ఇప్పటికే అమల్లో ఉన్న పథకానికి మరిన్ని మెరుగులు దిద్దుతూ మాడిఫైడ్ ఉడాన్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ప్రధాని మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ ఈ పథకానికి ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.28,840 కోట్లు కేటాయించారు. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2035-36 వరకు అంటే పదేళ్ల పాటు అమల్లో ఉంటుంది.

ఈ స్కీమ్ కింద ప్రస్తుతం వినియోగంలో లేని 100 విమానాశ్రయాలను (Airstrips) కొత్తగా అభివృద్ధి చేయనున్నారు. దీని కోసం రూ.12,159 కోట్లు కేటాయించారు. కొత్తగా అభివృద్ధి చేసిన విమానాశ్రయాల నిర్వహణ కోసం మూడేళ్ల పాటు ఆర్థిక సాయం అందిస్తారు. దీంతోపాటు కొండ, మారుమూల ప్రాంతాలు, ద్వీపాలకు కనెక్టివిటీని పెంచడానికి 200 ఆధునిక హెలిప్యాడ్లను నిర్మిస్తారు. సామాన్యులకు విమాన ప్రయాణం అందుబాటులోకి (తక్కువ ధరలో) తీసుకొచ్చేందుకు విమానయాన సంస్థలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (VGF) అందిస్తారు. ఇందుకోసం రాబోయే 10 ఏళ్ల కోసం దీని కింద రూ.10,043 కోట్లు వెచ్చించనున్నారు. 'ఆత్మనిర్భర్ భారత్'లో పవన్ హ్యాన్స్ కోసం హెచ్‌ఏఎల్ ధ్రువ్ హెలికాప్టర్లు, అలయన్స్ ఎయిర్ కోసం రెండు హెచ్‌ఏఎల్ డోర్నియర్ విమానాలను కొనుగోలు చేస్తారు.

ఉడాన్ పథకాన్ని 2016లో తొలిసారి ప్రారంభించారు. విమాన ప్రయాణాన్ని సామాన్యులకూ అందుబాటు ధరల్లో అందించడం దీని ముఖ్య ఉద్దేశం. విమాన సేవలు అందుబాటులోకి లేని ప్రాంతాలకు కనెక్టివిటీని పెంచడం, టైర్-2, టైర్-3 నగరాల్లో వాణిజ్యం, పర్యాటకాన్ని మెరుగుపరిచి వాటిని ఆర్థికంగా బలోపేతం చేయడం సవరించిన పథకం ముఖ్య ఉద్దేశం. అందుబాటు ధరలో విమాన ప్రయాణాన్ని అందించంతో పాటు మారుమూల, కొండ ప్రాంతాలకు సైతం అత్యవసర సేవలందేలా చొరవ తీసుకోవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వికసిత్ భారత్- 2047 లక్ష్యాలను చేరుకోవడంతో పాటు, విమానయాన రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వివరించారు.



## సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'.. ఆ రోల్ మిస్ అయిన రాజశేఖర్



టాలీవుడ్ మల్టీస్టారర్ సినిమాల్లో ఎవర్‌గ్రీన్ 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' (Seethamma Vakitlo Sirimalle Chettu). పెద్దోడు- చిన్నోడుగా వెంకటేశ్- మహేశ్‌బాబు ఎంతగా అలరించారో.. వాళ్ల తండ్రి పాత్రలో ప్రకాశ్‌రాజ్ అంతగా ఆకట్టుకున్నారు. ఏం జరిగినా అంతా మనమంచికే అన్నట్లు వ్యవహరించే ఈ రేలంగి మామయ్య పాత్ర కోసం ముందుగా రాజశేఖర్ (Rajashekhar)ను అనుకున్నారు మేకర్స్. కానీ, అనివార్య కారణాల వల్ల ఆయన నటించలేకపోయారు. స్వయంగా ఆయనే ఓ ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు.

"సీతమ్మ వాకిట్లో..'లో ఎప్పుడూ నవ్వుతూ ఉండే క్యారెక్టర్ కోసం మేకర్స్ నన్ను సంప్రదించారు. నా నవ్వు బాగుంటుందన్న విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ రోల్ నేను చేస్తే బాగుంటుందని అడిగారు. కానీ చేయలేకపోయా" అని తెలిపారు. నటించనందుకు ఎప్పుడైనా ఫీల్ అయ్యారా? అని అడగ్గా.. అలాంటిదేం లేదన్నారు. తనకు డ్యాన్స్ చేయడం ఇష్టం ఉండేది కాదని, అందుకే కెరీర్ ప్రారంభంలో కష్టపడాల్సి వచ్చేదని అన్నారు. అలా చేస్తూ ఉండగా కొన్నాళ్లకు డ్యాన్స్ అలవాటు అయిందని చెప్పారు.

తనకు గోళీల ఫ్యాక్టరీ ఉందంటూ వచ్చిన రూమర్స్‌పై నవ్వుతూ స్పందించారు. "దాని ద్వారా నెలకు రూ.3 కోట్లు సంపాదిస్తున్నానట. ఎందరికో ఉపాధి కల్పిస్తున్నానని అన్నారు. ఇంతకీ అదెక్కడ ఉందో తెలిస్తే బాగుంటుంది. ఈ వార్తలు చూసిన ఎంతోమంది కాల్ చేసిన నిజంగానే మీకు గోళీల ఫ్యాక్టరీ ఉందా? అని అడిగారు" అని చెప్పారు. ప్రస్తుతం 'బైకర్' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారాయన. ఈ మూవీలో హీరో శర్వానంద్‌కు తండ్రిగా నటించారు. అభిలాష్‌రెడ్డి దర్శకత్వం వహించిన స్పోర్ట్స్ యాక్షన్ మూవీ ఇది. ఏప్రిల్ 3న విడుదల కానుంది.



## పెళ్లి తర్వాత విరోష్ జోడి ఆనంద క్షణాలు.. వచ్చే ఐదేళ్లలో రష్మిక ప్లాన్ ఇదే!

వచ్చే ఐదేళ్లలో రష్మిక ప్రపంచాన్ని చుట్టి రావాలని అనుకుంటున్నారట. అందుకు తాను కూడా సిద్ధమని అంటున్నారు ఆమె భర్త, నటుడు విజయ్ దేవరకొండ. వీరిద్దరూ ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మధుర క్షణాలను ఆస్వాదిస్తున్నారు. విహారయాత్రలో భాగంగా థాయ్ వెళ్లారు. అక్కడి ప్రైవేటు రిసార్ట్‌లో ఆనంద క్షణాలను గడుపుతున్నారు. ఈ సందర్భంగా రష్మిక ఒక స్పెషల్ వీడియోను పంచుకున్నారు. "పెళ్లి వేడుకల తర్వాత ఒకట్రెండు రోజులు మేము ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ గడపాలనుకున్నాం. నిశ్చల ఉదయాలు.. ఈత కొలనులో మధ్యాహ్న స్నానాలు.. టేబుల్ టెన్నిస్ ఆడే సాయంత్రాలు, నవ్వులు, వినోదాలతో కూడిన సినిమాలు ఆస్వాదిస్తూ సాగే రాత్రులు.. కోహ్ సముయ్ ( ఓ దీవి) సొంత ఇల్లులా అనిపించింది. స్నేహితులతో కలిసి సరదాగా గడిపిన మధుర జ్ఞాపకాలు" అని రష్మిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్యా ఇలా సంభాషణ జరిగింది.

రష్మిక: నాభర్త.. అనడానికి ఇంకా అలవాటు పడుతున్నా..!

విజయ్: నా ప్రియమైన స్నేహితురాలు. ఆ స్థానం మారలేదు.

రష్మిక: తను ప్రయత్నం చేయకుండా ఉండడు. ఇది చాలా బాగుంటుంది.

విజయ్: డ్యాన్స్ చేయడం నాకంత సులభం అనిపించదు. కానీ, ఆమె అద్భుతంగా చేస్తుంది. ఇప్పటి నుంచి వచ్చే ఐదేళ్లలో ఏం చేయాలనుకుంటున్నావు!

రష్మిక: ప్రపంచాన్ని చుట్టి రావాలి. ఇలాంటి అందమైన ప్రదేశాలను గుర్తించండి

విజయ్: చేద్దాం! ప్రతి రోజును కొంచె కొంచెం అద్భుతంగా మార్చేస్తోంది.

ఫిబ్రవరి 26న విజయ్ రష్మిక వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇప్పుడు వీరిద్దరూ కలిసి 'రణబాలి'లో నటిస్తున్నారు. సెప్టెంబరు 11న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## దర్శకులు అలా రాయడమే

# గొప్ప పురస్కారం

దర్శకులు మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ లు రాశామని చెప్పడమే అతి పెద్ద అవార్డు అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె హిందీ చిత్రసీమ వెలుపల గుర్తింపు పొందడం గురించి పలు ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. "చిత్రపరిశ్రమలో నేను ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్నాను. బహుశా ఇండస్ట్రీ తొలినాళ్లలో నటన పరంగా నేను రెడీగా లేనేమో. కానీ, ఇప్పుడు నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను. మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రాశామని దర్శకులు చెప్పడమే నాకు దక్కిన అతిపెద్ద పురస్కారం. నిజమే నేను చేసిన మొదటి తెలుగు సినిమా 'సీతారామం' బ్లాక్ బస్టర్ అయింది. దాంతో నటిగా నాకు దక్షిణాదిలో మంచి గుర్తింపు దొరికింది. ఆ విధంగానే ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాను. ఇప్పుడు నేను చేస్తున్న 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగు, హిందీలో తెరకెక్కిస్తున్నారు. ముందుగా సన్నివేశాల్ని హిందీలో రిహార్సల్ చేయాలనుకునేదాన్ని. ఇప్పడీ విషయంలో కొంచెం మెరుగుపడ్డాన"ని చెప్పుకొచ్చింది. త్వరలోనే 'డెకాయిట్' చిత్రంలో అడివి శేష్ సరసన తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతుంది మృణాల్.



## 'ధురంధర్ 2' రికార్డులు బ్రేక్ చేయాలని..

## వారంతా ప్రార్థించాలి: రామ్‌గోపాల్ వర్మ

ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' (Dhurandhar 2) చిత్రం బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై రామ్‌గోపాల్ వర్మ స్పందించారు. భారతీయ సినిమా మారుతున్న తీరును విశ్లేషించారు. ఈ సినిమా సాధించిన రికార్డులపై ముఖ్యంగా దక్షిణాది సినీ పరిశ్రమ ఎలా స్పందిస్తుందనే అంశంపై ఆయన ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం సాధించిన భారీ విజయంపై దక్షిణాది ఫిల్మ్ మేకర్స్ అసూయతో ఉన్నారా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. "అసూయ అనేది సరైన పదం కాదు. కానీ వారికి ఈ విజయం నచ్చకపోవచ్చు. ఇప్పుడు చిత్ర పరిశ్రమలోని వారంతా కలిసి తిరుమల లాంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లి 'ధురంధర్' రికార్డులను తమ సినిమాలు బ్రేక్ చేయాలని దేవుడిని ప్రార్థిస్తారు. ఇప్పుడు వారికి అదొక్కటే మార్గం.



'టాక్సిక్' (Toxic) లాంటి సినిమాలు ఆ రికార్డులను తుడిచిపెట్టాలని వారంతా కోరుకుంటారు. నేను కేవలం టాక్సిక్ గురించే మాట్లాడడం లేదు.. అన్నిటి గురించి చెబుతున్నా. మేకింగ్ స్టైల్ గురించి మాట్లాడుతున్నాను" అని రామ్ గోపాల్ వర్మ (Ram Gopal Varma) అభిప్రాయపడ్డారు.

## రాజమౌళి 'వారణాసి' ప్రపంచం..

# వైరలవుతోన్న 'కాశీ' వీడియోలు



రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి (Varanasi) సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు (Mahesh babu) హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి.

అచ్చం కాశీ నగరంలానే..

ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు 700 x 400 అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది.

### ఈ ఆలయం ప్రత్యేకం..

ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

మారుతోన్న నగరం..

ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి 2027 వరకూ సాగనున్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. ప్రస్తుతం ఈ సెట్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. మహేశ్ బాబుకి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ చిత్రంలో విలన్‌గా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్న విషయం

## 26 ఏళ్ల వయసు వ్యత్యాసం..

## వామికాతో రొమాన్స్‌పై అక్షయ్ స్పందన



బాలీవుడ్‌లో కొంతకాలంగా సీనియర్ హీరోలు, యంగ్ హీరోయిన్ల మధ్య వయసు వ్యత్యాసం చర్చనీయాంశంగా మారింది. తాజాగా తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా' (Bhooth Bangla) ప్రమోషన్లలో అక్షయ్ కుమార్ ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలో ఆయనకు జోడీగా వామికా గబ్బి నటిస్తున్నారు. వీరిద్దరి మధ్య 26 ఏళ్ల గ్యాప్ ఉండడంపై ఆయన స్పందించారు.

"వయసు వ్యత్యాసం ఉంటే ఏంటి? ఇలాంటివి మనం గతంలో ఎప్పుడూ చూడలేదా? హాలీవుడ్‌లో కూడా ఇలాగే ఉంటుంది. కొన్నిసార్లు కథకు అవసరమై అలా ఎంపిక చేసుకుంటారు. నిజ జీవితంలో కూడా చాలామంది తమకంటే వయసులో పెద్దవారినో, చిన్నవారినో పెళ్లి చేసుకుంటున్నారు కదా. 'భూత్ బంగ్లా' షూటింగ్ సమయంలోనే నేను మొదటిసారి వామీని కలిశాను. ఆమె పనిచేసే విధానం చాలా విభిన్నంగా ఉంటుంది. సీన్ల గురించి నిరంతరం చదువుతూ, రిహార్సల్స్ చేస్తూ చాలా సీరియస్‌గా ఉంటుంది. గొప్ప నటి" అని అక్షయ్ (Akshay Kumar) పేర్కొన్నారు.

ఇదే అంశంపై దర్శకుడు ప్రియదర్శన్ కూడా స్పందించారు. నటీనటుల పాత్రలను మాత్రమే చూడాలని కోరారు. "గతంలో ఎంజీఆర్, ఎన్టీఆర్ లాంటి గొప్ప వారు చెప్పినట్లు.. ఒక నటుడి అసలు వయసుకి, స్క్రీన్ వయసుకి చాలా తేడా ఉంటుంది. ప్రేక్షకులు స్టార్‌లను స్క్రీన్‌పై కనిపించినవిధంగానే గుర్తుంచుకుంటారు. ఇందులో నాకైతే ఎలాంటి సమస్య కనిపించడం లేదు" అని తెలిపారు.

## రామ్‌చరణ్ కోలుకున్నారు..

## అప్‌డేట్ ఇచ్చిన 'పెద్ది' టీమ్



పెద్ది' (Peddi) సినిమా సెట్స్‌లో రామ్‌చరణ్‌కు గాయపడటంపై టీమ్ స్పందించింది. ప్రస్తుతం ఆయన (Ram Charan) కోలుకున్నారని తెలిపింది. సెట్స్‌లో చరణ్ కుడి కంటికి స్వల్ప గాయమైందని, తగిన ట్రీట్‌మెంట్ జరిగిందని పేర్కొంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిమానులకు సూచించింది. చరణ్ గాయం విషయంలో వస్తున్న రూమర్లను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. గురువారం (మార్చి 26) నుంచి చరణ్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారని తెలిపింది. మరోవైపు రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'పెద్ది' టీమ్ స్పెషల్ సర్‌ప్రైజ్ ఇవ్వబోతోంది. మార్చి 27న ఉదయం 11.07 గంటలకు స్పెషల్ వీడియోను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కుస్తీ పోటీలు నిర్వహించే బరిని పంచుకుంది.

## ఆ లిరిక్స్ అర్థం నాకూ తెలియదు: కేడీ సాంగ్

# వివాదంపై దర్శకుడి కామెంట్స్

ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే (KD Song controversy). అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు.

"ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు" అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను



ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు. ఇటీవల ఈ అంశంపై ప్రేమ్ భార్య రక్షిత కూడా స్పందించిన విషయం తెలిసిందే. గతంలో 'పీలింగ్స్', 'డ్రీమమ్ వేకపమ్', 'చోళీ కే పీచే' వంటి వందలాది పాటలు వచ్చినప్పుడు అందరికీ అవి సాధారణంగానే అనిపించాయని.. ఇప్పుడెందుకు ఈ పాట విషయంలో ఇలా చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. ధ్రువ్ సర్జా కథానాయకుడిగా నటించిన ఈ మూవీలో (KD: The Devil) నోరా ఫతేహి, సంజయ్‌దత్ కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 30న ఈ సినిమా విడుదల కానుంది.

## అప్పుడు కన్నీళ్లతోనే కేక్ కట్ చేశాను ..లక్ష్మణ్ శివరామకృష్ణన్




భారత (Team India) మాజీ లెగ్ స్పిన్నర్, వ్యాఖ్యాత లక్ష్మణ్ శివ రామకృష్ణన్.. కెరీర్‌లో తాను ఎదుర్కొన్న వివక్షను తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అతడు ఇటీవలే బీసీసీఐ (BCCI) వ్యాఖ్యాతల ప్యానెల్ నుంచి బయటకు వచ్చిన విషయం తెలిసిందే. శివరామకృష్ణన్ 14 సంవత్సరాల వయసులోనే తొలిసారి వివక్షను ఎదుర్కొన్నానని వివరించాడు.

'అది నా పని కాదు'

''చెపాక్‌లో భారత శిబిరంలో అప్పుడు నేను నెట్ బౌలర్‌గా చేరా. యూనిఫాంలో ఉన్న నేను దుస్తులు మార్చుకునేందుకు స్టేడియంలోని ఒక చిన్న గదిలోకి వెళుతున్నా. అప్పుడు ఒక సీనియర్ భారత బ్యాటర్ పిలిచి, తన బూట్లను శుభ్రం చేయమని కోరాడు. దీంతో నేను దిగ్భ్రాంతికి గురయ్యా. అతడి వైపు తిరిగి.. 'అది నా పని కాదు, మీరు మీ పని చేసుకోండి' అని చెప్పి అక్కడినుంచి ముందుకు కదిలా'' అని వివరించాడు. 'ఆ సీనియర్ ఆటగాడు నన్ను గ్రౌండ్ సిబ్బంది అని పొరబడి ఉంటాడేమో. జాతి వివక్ష, వర్ణ వివక్ష అంటే ఏమిటో అప్పుడు నాకు తెలియదు' అని శివ రామకృష్ణన్ అన్నాడు. కేవలం ఇదొక్క సంఘటనే కాదని.. తన కెరీర్‌లో ఇంకా చాలా జరిగాయని వివరించాడు.

'సునీల్ గావస్కర్ ఓదార్చాడు'

''తమిళనాడు జట్టులోని ప్రముఖ క్రికెటర్లు నన్ను కరుప (నల్లని చర్మం కలవాడు) అని ఎగతాళి చేసేవారు. ముంబయి, చండీగఢ్, జలంధర్‌లో నేను బౌండరీ దగ్గర ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పలువురు ప్రేక్షకులు నా రంగును వెక్కిరించేవారు. 'కాలియా.. తేరా క్యా హోగా' అని ఆట పట్టించేవారు'' అని అతడు వాపోయాడు. 17వ పుట్టిన రోజుకు తెచ్చిన కేక్‌తో ఒక సీనియర్ క్రికెటర్ తన చర్మపు రంగును ఎలా పోల్చాడో శివరామకృష్ణన్ వివరించాడు. అప్పుడు తనను సునీల్ గావస్కర్ (Sunil Gavaskar) ఓదార్చిన సంఘటనను గుర్తుచేసుకున్నాడు.

హే సన్నీ, నువ్వు సరైన రంగు కేక్ ఆర్డర్ చేశావు. నల్లగా ఉండే అబ్బాయికి ఇంత డార్క్ చాక్లెట్ కేక్.. అని ఒక సీనియర్ ఆటగాడు.. సునీల్ గావస్కర్‌తో అన్నాడు. అప్పుడు నేను ఏడవడం మొదలుపెట్టి, కేక్ కట్ చేయడానికి నిరాకరించా. ఆ సమయంలో సునీల్ గవాస్కర్ నన్ను ఓదార్చాడు. ఆ తర్వాత నేను కన్నీళ్లతోనే కేక్ కట్ చేశాను' అని శివరామకృష్ణన్ తనకు జరిగిన అవమానాల గురించి పేర్కొన్నాడు.

## మా నాన్నను మూర్ఖుడన్నారు.. ఆ రూ.24 వేల కోసం చాలా కష్టపడ్డారు ..ఆర్సీబీ క్రికెటర్



**నైపుణ్యం ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి విజయం సాధించవచ్చని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యువ ఆటగాడు మంగేశ్ యాదవ్ నిరూపించాడు. ట్రక్ డ్రైవర్‌గా పనిచేసే తన తండ్రి కష్టాన్ని దగ్గర్నుంచి చూశానని.. తనను దిల్లీ పంపించేందుకు రూ. 24 వేలను సమకూర్చేందుకూ చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తు చేసుకున్నాడు. గత ఐపీఎల్ వేలంలో ఆర్సీబీ అతడిని రూ. 5.20 కోట్లకు తీసుకుంది. తన సక్సెస్ వెనుక తండ్రితోపాటు కోచ్ ఫూల్ చంద్ శర్మ కీలక పాత్ర పోషించినట్లు మంగేశ్ చెప్పాడు. తన కుమారుడి ఆర్థిక అవసరాల కోసం నిద్రలేని రాత్రులు గడిపినట్లు అతని తండ్రి తెలిపారు.**

వారిద్దరే కారణం..

''నేను ఇవాళ క్రికెట్ ఆడుతున్నానంటే కారణం మా నాన్నతోపాటు కోచ్ ఫూల్ చంద్ శర్మదే కీలక పాత్ర. నేను తొలినాళ్లలో టెన్నిస్‌బాల్ టోర్నీలో ఆడుతుంటే మా అంకుల్ ఒకాయన నాలోని ఆటను గుర్తించారు. ఆయనే కోచ్ వద్దకు వెళ్లేలా మోటివేట్ చేశారు. దిల్లీకి వెళ్లేటప్పుడు మా నాన్న రూ. 24 వేలను ఇచ్చారు. అందుకోసం ఆయన చాలా కష్టపడ్డారు. అంత సొమ్ము తొలి నెలలోనే ఎలా అయిపోయిందో కూడా నాకు అర్థం కాలేదు. కోచింగ్ తీసుకుంటుండగా ఒకానొక సమయంలో నేను కాస్త బద్ధకంగా తయారయ్యా. అప్పుడు కోచ్ సర్ వెంటనే నన్ను బ్యాగ్ సర్దుకొని ఇంటికి వెళ్లమన్నారు. అప్పుడు మరోసారి ఇలాంటి పొరపాటు జరగదని క్షమాపణలు అడిగా. ఒక్కసారి నా కుటుంబం, మా నాన్న పడిన కష్టాలు గుర్తొచ్చాయి. ప్రతి ఒక్కరూ నా కోసం త్యాగం చేశారు. ఐపీఎల్ కోసం ట్రయల్స్ నిర్వహిస్తున్నప్పుడు దినేశ్ కార్తిక్ సర్ కలిశారు. భిన్నమైన సమయాల్లో బౌలింగ్ ఎలా చేస్తావో బంతు లేయించారు. వేలం తర్వాత మళ్లీ ఆయన్ను కలిశా. నాపై నమ్మకం ఉంచినందుకు పాదాలకు నమస్కరించి ధన్యవాదాలు చెప్పా. నా క్రికెట్ కెరీర్ కోసం మా నాన్న, కుటుంబం చేసిన త్యాగం మాటల్లో వర్ణించలేనిది. నన్ను ఆటకు పంపిస్తుంటే సమాజమంతా మా నాన్నను తెలివితక్కువవాడిగా అభివర్ణించింది. ఇప్పుడు ఆయన ఎంతో గర్వపడుతున్నారు'' అని 23 ఏళ్ల మంగేశ్ గుర్తు చేసుకున్నాడు.

అప్పుడు అలా అనిపించేది..

''డబ్బుల కోసం చాలా కష్టాలు పడ్డాం. కొన్నిసార్లు నిద్రలేని రాత్రులు గడిపా. ఎలా డబ్బు పంపించాలని ఆలోచిస్తూ ఉండేపోయేవాడిని. ట్రక్ డ్రైవర్ల జీవితమంటే ఎప్పుడూ హడావుడే. కనీసం తినేందుకూ సమయం ఉండదు. ట్రక్ నిండుగా ఉన్నప్పుడు దానిని ఖాళీ చేయాల్సి ఉంటుంది. ట్రక్‌ను ఫిల్ చేసేటప్పుడూ తొందర తప్పదు. మా వాడి కలను నిజం చేయాలనే లక్ష్యంతో పనిచేశాం. సెలక్షన్ సమయంలో పొరపాటున తన పేరును పిలిచామని చెప్పినప్పుడు చాలా బాధగా అనిపించేది. అనవసరంగా అతడిని క్రికెట్ వైపు మళ్లించి ఏదైనా తప్పు చేశానా? అని భావించిన సందర్భాలూ ఉన్నాయి. ట్రక్ డ్రైవర్‌గా మాకు పెద్దగా గౌరవం ఉండదు. నేను అడగిన దానికంటే మంగేశ్ ఎక్కువ సాధించాడు'' అని అతని తండ్రి వెల్లడించారు.

# ఐపీఎల్ అనగానే.. ఠక్కున గుర్తుకొచ్చేవివే..




ఐపీఎల్ ఓ బ్రాండ్. కేవలం సంపాదన, ఆటపరంగానే కాకుండా.. అభిమానులకు మరిచిపోలేని అనుభవాలను పంచిన లీగ్. కేవలం సంబరాలు మాత్రమే కాదండోయ్.. ఉత్కంఠభరిత మ్యాచ్‌లతోపాటు వివాదాలనూ చూశాం. మరో మూడు రోజుల్లోనే 19వ ఎడిషన్ స్టార్ట్ అవుతుంది. ఈ క్రమంలో ఐపీఎల్ అనగానే ఠక్కున గుర్తుకొచ్చే కొన్ని అంశాలపై ఓ లుక్కేద్దాం..

ఆ స్టార్లు వస్తే చాలు..

ఐపీఎల్ అనగానే ధోని ఎలా అలరిస్తాడు.. రోహిత్ శర్మ ఈసారి ముంబయికి ఆరో కప్ అందిస్తాడా.. విరాట్ కోహ్లీ దూకుడు కొనసాగిస్తాడా?.. ఈ వ్యాఖ్యలు వినడం కామన్. తొలి సీజన్ మొదలైనప్పటి నుంచి ఆడుతోన్న స్టార్ క్రికెటర్లను వేళ్లపై లెక్కపెట్టొచ్చు. అందులో ప్రధానంగా ధోని, రోహిత్, విరాట్ కోహ్లీ ఉంటారు. ఎంతమంది వచ్చి వెళ్తున్నా సరే.. ఐపీఎల్‌లో ఈ ముగ్గురి సందడి భిన్నమైనదే.

టెన్షన్.. టెన్షన్..

ఇరు జట్ల స్కోర్లు సమమైనప్పుడు టీ20ల్లో మ్యాచ్ విజేతను తేల్చేందుకు సూపర్ ఓవర్ పద్ధతిని పాటిస్తారని తెలుసు కదా.. ఐపీఎల్‌లోనూ ఇప్పటి వరకు 15 సార్లు 'సూపర్' ఓవర్‌తో ఫలితం తేల్చారు. అయితే, 2020 సీజన్ మనకు బాగా గుర్తుండిపోతుంది. ఎందుకంటే ఆ సీజన్‌లో ఏకంగా నాలుగు మ్యాచులను ఇలాంటి పద్ధతితోనే విజేత ఎవరో తేలింది. అన్నింటికంటే ముంబయి X బెంగళూరు మ్యాచ్ భలే మజాను ఇచ్చింది. 202 పరుగుల లక్ష్య ఛేదనలో ముంబయి 20 ఓవర్లకు 201 పరుగులే చేయగలిగింది. దీంతో సూపర్ ఓవర్ తప్పనిసరైంది. సూపర్ ఓవర్‌లో ముంబయిపై ఆర్సీబీ విజయం సాధించింది. బుమ్రా వేసిన ఆ సూపర్ ఓవర్‌లోనూ ఎనిమిది పరుగులను చేయడానికి బెంగళూరు చివరి బంతి వరకూ ఆడిందంటే ఎంత ఉత్కంఠభరితంగా సాగిందో కదా..

నిషేధాలు.. అరెస్ట్

సుదీర్ఘమైన లీగ్‌లో వివాదాలకూ కొదవేం లేదు. శ్రీశాంత్‌పై హర్భజన్ చేయి చేసుకున్న ఘటన ఇప్పటికీ అప్పుడప్పుడు వార్తల్లో నిలుస్తుంటుంది. మాజీలుగా మారిన వారిద్దరూ కలిసిపోయినా సరే 'చెంపదెబ్బ' వ్యవహారం మాత్రం ఐపీఎల్‌లో ఓ సంచలనంగా నిలిచిపోయింది. ఆ తర్వాత శ్రీశాంత్ (2013లో) స్పాట్ ఫిక్సింగ్ కారణంగా నిషేధం ఎదుర్కొన్నాడు. ఇక 2016, 2017 రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్‌పై రెండేళ్ల బ్యాన్ పడింది. ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ 2012 సీజన్ సమయంలో ఆర్సీబీ ఆటగాడు లూక్ పోమెర్‌బాష్‌ను దిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. కోల్‌కతా నైట్‌రైడర్స్ సహ యజమాని షారుక్ ఖాన్‌పై ఓ స్టేడియం నిర్వాహకులు బ్యాన్ విధించారు. వాంఖడే మైదానం సిబ్బందితో తీవ్ర వాగ్వాదం చేయడంతో ఐదేళ్లపాటు అతడిని నిషేధిస్తూ నిర్వాహకులు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తన పిల్లలతో సెక్యూరిటీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించడం వల్లే వాగ్వాదం చేసినట్లు షారుక్ తెలిపాడు. అయితే, షారుక్ సినిమా ప్రమోషన్ కోసం ఇలా చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

తొలిసారి కోపంగా ధోని..

మైదానంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రశాంతంగా కనిపించే ధోని తొలిసారి కోప్పడ్డాడు. అదీనూ అంపైర్లపై కావడం గమనార్హం. 2019 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ సందర్భంగా అంపైర్ తొలుత నోబాల్‌గా ప్రకటించారు. అప్పుడు సీఎస్‌కే బ్యాటింగ్ చేస్తోంది. అయితే, వెంటనే ఆ నిర్ణయాన్ని అంపైర్ ఉపసంహరించుకోవడంతో ధోనికి ఆగ్రహం వచ్చింది. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న ధోని నేరుగా మైదానంలోకి వచ్చి అంపైర్లపై అసహనం వ్యక్తం చేశాడు. అందుకు అతడిపై 50 శాతం జరిమానా పడింది. తన కెరీర్‌లో ఇదే అతిపెద్ద పొరపాటుగా పేర్కొంటూ ధోని పలు సందర్భాల్లో పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. అభిమానులు ధోనిని ఇలా చూడటం అదే తొలిసారి.

ఒకరిపైకి మరొకరు

ఇప్పటి వరకు జరిగిన 18 ఎడిషన్లలో అత్యంత వివాదాస్పదమైన ఘటన ఒకటుంది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, ప్రస్తుత టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఒకానొక సమయంలో ఒకరిపైకి మరొకరు దూసుకొచ్చేంతగా పరిస్థితి మారింది. అది 2023 సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్. ఎల్‌ఎస్‌జీకి గంభీర్ మెంటార్. మ్యాచ్ సందర్భంగా ఎల్‌ఎస్‌జీ ఆటగాడు కేల్ మయేర్స్‌తో కోహ్లీ ఏదో మాట్లాడుతుండగా.. గంభీర్ మధ్యలో కలగజేసుకుని తీసుకెళ్లాడు. దీంతో గంభీర్‌తో కోహ్లీ వాగ్వాదానికి దిగాడు. ''మా ప్లేయర్‌ను ఏమైనా అంటే.. నా కుటుంబాన్ని అన్నట్లే' అని గంభీర్ చెప్పగా.. ''అయితే, మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకో'' అని కోహ్లీ ఘాటుగా స్పందించాడు. ఆ తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు వచ్చి వారిని పక్కకు తీసుకెళ్లడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## అమ్మేశారు.. చేతులు మారిన ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్

బెంగళూరు: ఐపీఎల్‌లో రెండు ఫ్రాంఛైజీలు చేతులు మారాయి. లీగ్‌లో అత్యంత ఆకర్షణీయ జట్లలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో పాటు రాజస్థాన్ రాయల్స్ వేరే యాజమాన్యాల అధీనంలోకి వెళ్లబోతున్నాయి. లీగ్ ఆరంభం నుంచి ఆర్సీబీని నడిపిస్తున్న యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ (యుఎస్ఎల్) సంస్థ.. ఏకంగా రూ.16,706 కోట్ల ధరకు ఆర్సీబీని అమ్మేసింది. ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ఇండియా, బోల్ట్ వెంచర్స్, బీఎక్స్‌పీఈబ్లాక్‌స్టోన్ సంస్థలు కలిసి ఈ ఫ్రాంఛైజీని చేజిక్కించుకున్నాయి. ఆర్సీబీ పురుషులతో పాటు మహిళల జట్టును కూడా కలిపే ఈ నాలుగు సంస్థల కన్సార్షియం సొంతం చేసుకుంది. మరోవైపు అమెరికాకు చెందిన ప్రముఖ టెక్ వ్యాపారవేత్త కల్ సోమని నేతృత్వంలోని కన్సార్షియం సుమారు రూ.15,300 కోట్లకు రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీని కొనుగోలు చేసింది. సోమనితో పాటు రిటైల్ దిగ్గజం 'వాల్‌మార్ట్'కు చెందిన రాబ్ వాల్టన్, ఫోర్డ్ మోటార్ కంపెనీ యజమాని హాంప్ కుటుంబం కన్సార్షియంలో సభ్యులుగా ఉన్నారు. అరిజోనా కేంద్రంగా పనిచేసే సోమని గతంలోనే రాజస్థాన్ ఫ్రాంచైజీలో పెట్టుబడులు పెట్టాడు.

**అప్పుడు 500 కోట్లు, 300 కోట్లు**

ఆర్సీబీని తాము కొనుగోలు చేసినట్లు ఆదిత్య బిర్లా గ్రూప్ అధినేత కుమార మంగళం బిర్లా, టైమ్స్ గ్రూప్ ఛైర్మన్ సత్యన్ గజ్వాని ధ్రువీకరించారు. 2008లో ఐపీఎల్ ఆరంభమైనపుడు ఆర్సీబీ ఫ్రాంఛైజీ విలువ రూ.500 కోట్లే కావడం విశేషం. అప్పటికి లీగ్‌లో అత్యధిక ధర పలికిన రెండో ఫ్రాంఛైజీ అదే. అప్పుడు ఈ జట్టును కొన్న విజయ్ మాల్యా తర్వాత ఆర్థిక వివాదాల్లో చిక్కుకుని దేశం విడిచి వెళ్లిపోయాడు. మాల్యా భాగస్వామిగా ఉన్న యుఎస్ఎల్ సంస్థ ఫ్రాంఛైజీని నడిపించింది. ఐపీఎల్ ట్రోఫీ కోసం సీజన్ ఆరంభం నుంచి కొనసాగుతున్న నిరీక్షణకు గత ఏడాదే ఆర్సీబీ తెరదించింది. కానీ ట్రోఫీ విజయోత్సవ వేడుకల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడంతో ఆర్సీబీకి అప్రతిష్ఠను తెచ్చిపెట్టింది. దీనికి సంబంధించిన వివాదాలు, కేసుల నేపథ్యంలోనే ఆర్సీబీని యాజమాన్యం అమ్మకానికి పెడుతున్నట్లు వార్తలు వచ్చాయి. కారణాలు ఏవైనా సరే.. ఇప్పుడు ఆర్సీబీ చేతులు మారబోతోంది. ఇక ఐపీఎల్ ప్రారంభంలో అత్యల్పంగా రూ.300 కోట్లకు అమ్ముడైన రాజస్థాన్.. ఇప్పుడు ఈ స్థాయిలో విలువను దక్కించుకోవడం విశేషం. ఈ రెండు ఒప్పందాలకు బీసీసీఐతో పాటు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోద ముద్ర వేయాల్సి ఉంది.




### ఆర్సీబీ విలువలో 0.5% ఇచ్చినా చాలు

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (Royal Challengers Bengaluru) ఫ్రాంచైజీ రూ.16,706 కోట్ల భారీ ధరకు అమ్ముడైన వేళ నెదర్లాండ్స్ క్రికెటర్ పాల్ వాన్ మీకెరెన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీ అమ్ముడైన మొత్తంలో 0.5 శాతాన్ని వెచ్చించినా చాలు నెదర్లాండ్స్ క్రికెట్ గతి మారుతుందన్నాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా అతడు స్పందించాడు. 'ఒకవేళ వారు నెదర్లాండ్స్ క్రికెట్‌కు 0.5% ఇవ్వగలిగితే, మనం పూర్తిస్థాయి సభ్యులతో.. అంతరాన్ని తగ్గించి, ఈ క్రీడను మరింత ప్రపంచవ్యాప్తం చేయగలం' అని నెదర్లాండ్స్ పేస్ బౌలర్ వాన్ మీకెరెన్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు.**

## ముచ్చట్లు.. ధోని సిక్స్.. సూర్యపై ఫోకస్.. జాన్సన్‌కు ఛాన్స్






ఒకవైపు ఆటగాళ్ల సాధన.. మరోవైపు మాజీల విశ్లేషణ.. అటువైపు గాయాలతో వైదొలిగిన వారి స్థానాల్లో రీప్లేస్‌మెంట్‌లతో ఐపీఎల్ 2026 సీజన్ హడావుడి మొదలైంది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో ధోని అలవోకగా సిక్స్‌లు కొట్టేశాడు. ఇప్పుడందరి దృష్టి సూర్యకుమార్ యాదవ్‌పైనే ఉందని మహ్మద్ కైఫ్ విశ్లేషించాడు. ఇక ఆసీస్ పేసర్ స్పెన్సర్ జాన్సన్‌కు భలే అవకాశం వచ్చింది.

సూపర్ టచ్‌లో ఎంఎస్‌డీ

ఎప్పుడెప్పుడు 'తలా' ఎంఎస్ ధోని ఆటను చూడాలని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మైదానంలో అతడు కనిపిస్తే చాలు జోష్ వచ్చేస్తుంది. ఇప్పటికే ప్రాక్టీస్‌ను మొదలెట్టేశాడు. తాజాగా సీఎస్‌కే ఇంట్రాటీమ్ మ్యాచ్‌లో ధోని కొట్టిన సిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలా సింపుల్‌గా స్టాండ్స్‌లోకి పంపాడు. ఎంఎస్‌డీ మంచి టచ్‌లోనే ఉన్నాడంటూ కామెంట్లు చేస్తున్నారు అభిమానులు

ఆ తప్పు చేయొద్దు: కైఫ్

''ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబయి ఇండియన్స్ రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించాక చాలా ఇబ్బంది పడింది. పాండ్య కుదురుకోవడానికి సమయం తీసుకున్నాడు. దీంతో ఆ సీజన్‌లో దారుణమైన ప్రదర్శనతో వైదొలగింది. కానీ, 2025 ఎడిషన్‌లో మాత్రం క్వాలిఫయర్స్‌కు చేరుకుంది. హార్దిక్ పాండ్య సారథ్యం బాగుంది. మొన్నటి వరకూ హార్దిక్ హాట్ టాపిక్. కానీ, ఈసారి సూర్యకుమార్ యాదవ్ పేరు చర్చకొస్తోంది. టీ20 ప్రపంచ కప్‌లో టీమ్ఇండియాను విజేతగా నిలబెట్టిన సూర్యను సారథిగా చేయాలని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు హార్దిక్ మెరుగైన స్థితిలోనే ఉన్నాడు. కాబట్టి, రోహిత్ విషయంలో వ్యవహరించినట్లు హార్దిక్‌ను పక్కన పెట్టి సూర్యను తెస్తారని అనుకోను'' అని భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ విశ్లేషించాడు.

ఎలిస్ స్థానంలో..

గాయం కారణంగా వైదొలగిన నాథన్ ఎలిస్ స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్ మరొక పేసర్‌ను తీసుకుంది. అతడూ ఆస్ట్రేలియాకు చెందిన బౌలరే కావడం గమనార్హం. ఈ మేరకు సీఎస్‌కే ప్రకటన విడుదల చేసింది. నాథన్ ఎలిస్ స్థానంలో స్పెన్సర్ జాన్సన్‌ను తీసుకున్నట్లు వెల్లడించింది. అతడికి సీఎస్‌కే రూ. 1.5 కోట్లను చెల్లించనుంది. ఆసీస్ తరఫున 13 టీ20లు ఆడిన జాన్సన్.. గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అయితే, అతడు జట్టుతో చేరేందుకు సమయం పట్టనుంది. ఏప్రిల్ 21న లేదా 23వ తేదీన సీఎస్‌కే స్క్వాడ్‌లో చేరనున్నాడు.